# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 107 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 26 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna guntur Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఏపీ సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ



వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి గురువారం లేఖ రాశారు.

పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు.

వర్షం వల్ల కోస్తా జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని వెల్లడించారు

2

## తెలంగాణ బడ్జెట్.. కేటాయింపులు..



2లో

తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లు.

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం వంటి వివరాలను వెల్లడించారు.

## గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ హామీలు నెరవేరడం అంతే నిజం.. బండి సంజయ్ ఎద్దేవా



2

రుణ మాఫీ వల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుందని బండి సంజయ్ అన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్ గాడిద గుడ్డేనా? .. 6 గ్యారంటీలు రాష్ట్ర బడ్జెట్ గాడిద గుడ్డేనా?

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాబోయే ఐదేళ్లలో కూడా అమలు చేయడం అసాధ్యమని బడ్జెట్‌లోనే తేలిందన్నారు.

అప్పులు ఉన్నందున హామీలు అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా?

# శాంతి భద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

- గతంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామని చెప్పారు.
- హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణిచి వేశామన్నారు.
- ప్రతి రంగంపై చంద్రబాబు ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని నిర్ణయించింది.



అమరావతి, : వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో దయనీయంగా మారిన శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం అయిదు అంశాలుగా శ్వేతపత్రాన్ని విభజించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు శాంతి భద్రతలను చాలా చక్కగా మెయింటెయిన్ చేశారన్నారు.

### ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేయడం కోసం..

గతంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామని చెప్పారు. సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలని చూశామని.. ఆ క్రమంలో చివరకు తమ పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు ఇద్దరిని అరెస్ట్ చేసిన తర్వాత మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. తద్వారా రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.. అలాగే హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణిచి వేశామన్నారు. దీంతో మత సామరస్యానికి వేదికగా హైదరాబాద్‌ను నిలిపామని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు.. వామపక్ష తీవ్రవాదాన్ని సైతం గ్రేహౌండ్స్ ద్వారా అదుపులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేశామన్నారు .ఇటీవల లోక్‌సభతోపాటు ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఓటరు.. ఎన్డీయే కూటమికి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. అయితే గత జగన్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, ఆర్థికాభివృద్ధే కాదు.. శాంతి భద్రతలు సైతం క్షీణించాయి. ఈ నేపథ్యంలో దాదాపు ప్రతి రంగంపై చంద్రబాబు ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని నిర్ణయించింది. అందులోభాగంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులపై సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేశారు.

## తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ



తిరుపతి,: తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఉచిత సర్వ దర్శనానికి 17 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు, టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇక రూ.300 ప్రత్యేక దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. మరోవైపు.. టైమ్ స్లాట్ ఎస్-ఎస్ దర్శనం కోసం 6 కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి ఉండగా.. 4 గంటల సమయం పడుతోంది. నిన్న (బుధవారం) 73,023 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో 26,942 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి హుండీ ఆదాయం 3.98 కోట్లుగా లెక్క తేలింది.

# తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఏమిచ్చారు?

- కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణకు నిధుల కేటాయింపు వ్యవహారంపై చర్చ
- "తెలంగాణ అనే పేరు పలకడానికి కూడా కేంద్రం ఇష్టపడటం లేదు" అని వ్యాఖ్యానించారు.
- రెండు రాష్ట్రాలు సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.
- ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లను తెలంగాణకు మంజూరు చేయాలి.
- వాస్తవానికి రూ.14వేల కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.
- బడ్జెట్‌కు ఒక రోజు ముందు ఢిల్లీలో కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు.



వివరాలు 2లో..

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణకు నిధుల కేటాయింపు వ్యవహారంపై చర్చ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, పోలవరం సహా వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపుపై మాట్లాడుతూ నిర్మలా సీతారామన్.. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావించారు. అదే చట్టం కింద ఏర్పాటైన తెలంగాణకు మాత్రం నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ మండిపడుతున్నాయి. కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. "తెలంగాణ అనే పేరు పలకడానికి కూడా కేంద్రం ఇష్టపడటం లేదు" అని వ్యాఖ్యా నించారు. "కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించాల్సిన నిధుల్లో వివక్ష చూపడాన్ని ఖండిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన

## తనకెంతో ఇష్టమైన టీచర్గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2

- 9వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉత్సాహంగా గడిపారు.
- డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయంలో కాసేపు ఉపాధ్యాయురాలిగా మారిపోయారు.
- ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్క నాటాలని పిలుపునిచ్చారు.

# ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సంచలన వ్యాఖ్యలు

- ఉచిత పథకాల్లో స్థిరత్వం తేవాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.
- ఉచిత పథకాల అమలుతో భవిష్యత్ తరాలపై భారం మోపవద్దని తెలిపారు.
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



2లో

ఢిల్లీ: వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉచిత పథకాల్లో స్థిరత్వం తేవాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఉచిత పథకాల అమలుతో భవిష్యత్ తరాలపై భారం మోపవద్దని తెలిపారు. 'మీరు (రాజకీయ పార్టీలు) ప్రకటించే ఉచిత పథకాలను

## వైఎస్సార్సీపీ ఢిల్లీ ధర్నా విజయవంతం.. గన్నవరంలో జగన్కు ఘన స్వాగతం




2

- టీడీపీ కూటమి అరాచక పాలనపై చేపట్టిన ధర్నా
- గురువారం ఉదయం గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకున్న ఆయనకు, నేతలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.
- ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరినప్పటి నుంచి శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి.

ఎన్టీఆర్,: టీడీపీ కూటమి అరాచక పాలనపై చేపట్టిన ధర్నా సూపర్ సక్సెస్ కావడంతో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి తిరిగి ఏపీకి చేరుకున్నారు. గురువారం ఉదయం గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకున్న ఆయనకు, నేతలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. జగన్ ను అభిమానులు చుట్టుముట్టగా... ఓపికగా ఆయన సెల్ఫీలు దిగారు.

## దేశంలోనే సీనియర్ మోస్ట్ నాయకుడ్ని నేనే..

### చంద్రబాబు సెన్సేషనల్ కామెంట్స్



2


1978లో తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యానని.. 80లో మంత్రి అయ్యానని.. అప్పట్నుంచి రాజకీయాల్లో ఉన్నా.

అమరావతి: తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో జగన్‌రెడ్డి లాంటి వ్యక్తిని చూడలేదని.. కనీసం చదవలేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీలో శాంతి భద్రతలపై

# కాళేశ్వరంపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
- కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.
- కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు.





2లో

కరీంనగర్: ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో కాంగ్రెస్ నేతలు చూపుతున్నారని విమర్శించారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నా డ్యాంల పరిశీలన చేస్తున్నామని వివరించారు. రైతులు ఆందోళన చెందితే ఇంకా ఎందుకు పంపింగ్ చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద పంపులు ఆన్ చేస్తే అన్ని ప్రాజెక్టులు నీటితో నింపవచ్చని అన్నారు. మేడిగడ్డ కొట్టుకు పోతుందని చేసిన ప్రచారం వట్టిదేనని తేల్చిచెప్పారు. శాసనసభ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. రేపు కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

రేపు మేడిగడ్డ , కన్నెపల్లి పంపు హౌజ్ సందర్శన

కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వారు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి

## ఏపీ సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ

(మొదటి పేజి తరువాయి..)



అమరావతి : ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి గురువారం లేఖ రాశారు. రాష్ట్రాన్ని ఇటీవల కుదుపేసిన వర్షాల వల్ల తీవ్ర పంట నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారాన్ని అందజే యాలని ఆమె డిమాండ్ చేశారు. వర్షం వల్ల కోస్తా జిల్లాలో భారీగా పంట నష్టం జరిగిందని వెల్లడించారు. పంట కాలువలు మరమ్మతులకు నోచుకోక పోవడం వల్ల వర్షం నీరు పంట పొలాల్లో చేరి తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. భారీ వర్షాలకు జరిగిన నష్టంపై క్యాబినేట్ మంత్రులు, ఎంపీలు, స్థానిక ఎమ్మెల్యేలు మీ దృష్టికి తీసుకురాకపోవడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై అధికారులను క్షేత్రస్థాయికి పంపి నివేదికలను తెప్పించుకోవాలని సూచించారు.అదేవిధంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగు నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కాలువల మరమ్మతులకు కేటాయించిన నిధులను దారి మళ్లించడంతో కాలువల మరమ్మతును , పూడిక మట్టిని తొలగించడంలో ఘోరం విఫలమైందని ఆరోపించారు. మీరైనా నిధులను కేటాయించి జిల్లా అధికారులచేత కాలువల మరమ్మతు పనులను పూర్తి చేయించాలని కోరారు.

## దేశంలోనే సీనియర్ మోస్ట్ నాయకుడ్ని నేనే..

(మొదటి పేజి తరువాయి..)

అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1978లో తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యానని.. 80ల్లో మంత్రి అయ్యానని.. అప్పట్నుంచి రాజకీయాల్లో ఉన్నానని.. ఇప్పుడు దేశంలోనే సీనియర్ మోస్ట్ నాయకుడ్ని నేనే అని అన్నారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు అంతా నా తర్వాత వచ్చారని అన్నారు. రాజకీయాల్లో ఉంటే చరిత్ర అంతా చూస్తుంటాం కదా.. కానీ దేశంలో జగన్‌లాంటి వ్యక్తి ఎవరూ తగల్లేదని అన్నారు. జగన్‌లాంటి వ్యక్తి చరిత్రలో ఒకడు దొరికాడని.. నార్త్ కొరియాలో ఒకరు ఉన్నాడని చంద్రబాబు అన్నారు. చరిత్రలో పాబ్లో ఎస్కోబార్ ఉన్నారని తెలిపారు. ఎస్కోబార్ కొలంబియన్ డ్రగ్ లార్డ్ అని.. నార్కో టెర్రరిస్ట్ అని అన్నారు. అతను పొలిటీషియన్ అయిపోయి.. మిడిల్ ఇన్ కార్టల్ అనే పేరు పెట్టి డ్రగ్స్ అమ్మడానికి కారిడార్లను ఎస్టాబ్లిష్ చేశాడని చెప్పారు. దీంట్లో 30 బిలియన్ డాలర్లు సంపాదించడన్నారు. అది ఇప్పుడు 90 బిలియన్ డాలర్లు అయ్యాయని తెలిపారు. ఇతను 76లో అరెస్టు అయ్యాడని.. 80ల్లో నంబర్‌వన్ అండ్ రిచెస్ట్ డ్రగ్ లార్డ్ ఆఫ్ ది వరల్డ్ అయ్యాడన్నారు. డ్రగ్స్ అమ్మి కూడా రిచెస్ట్ ఫెలో అయ్యారని అన్నారు .మాజీ ముఖ్యమంత్రి ఉద్దేశం కూడా అదే అని ఎద్దేవా చేశారు. టాటా, రిలయన్స్, అదానీ వద్ద డబ్బులు ఉన్నాయని.. వాళ్ల కంటే ఎక్కువ సంపాదించాలనేది జగన్ కోరిక అన్నారు. కొంతమందికి నీడ్ ఉంటుంది.. కొంతమందికి గ్రీడ్ ఉంటుంది%% కొంతమందికి పిచ్చి ఉంటుందని అన్నారు. అలా పిచ్చి పట్టిన వాళ్లే ఇలా చేస్తారని ఎద్దేవా చేశారు. రాజకీయాలు ప్రజాస్వామ్యయుతంగా, నీతి నిజాయితీగా చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. వన్ ఆఫ్ ది బెస్ట్ డెమోక్రసీ ఇన్ ది వరల్డ్ ఇండియా అని తెలిపారు. అలాంటి ఇండియాలో ఇలాంటి హింసకు, నేర చరిత్రకు తావు ఉన్నదా అనేది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నేను ముఖ్యం కాదు.. ఈ రాష్ట్రం ముఖ్యం.. నేను శాశ్వతం కాదు.. ఈ రాష్ట్ర శాశ్వతం అని అన్నారు. అలాంటి ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు సూచించారు. మనల్ని ఇబ్బంది పెట్టారని మాట్లాడటం లేదు.. మీ అందరికీ ఇబ్బంది ఉంది.. నన్ను కూడా ఇబ్బంది పెట్టారు.. కానీ భగవంతుడు కాపాడాడన్నారు. వారిపై కక్ష తీర్చుకోవడానికి సిద్ధంగా లేనని.. ఆ భగవంతుడే శిక్షించాడని చెప్పారు. ఎవరూ రాజకీయాల్లో ఉన్నా ఫర్వాలేదు ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హత లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై ప్రజలు కూడా ఆలోచించాలని అన్నారు.

## ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజి తరువాయి..)

ఈనాడు సమర్థించుకోవచ్చు. కానీ ప్రజాభిప్రాయం ప్రకారం పన్నుచెల్లింపుదారులకు జవాబుదారీగా ఉండాలి. మీరు కొందరు వ్యక్తుల నుంచి పన్ను వసూలు చేసి మరికొందరికి ఇస్తున్నారు. ఉచిత పథకాలకు అర్హులై ఉండాలి' అని పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించిన మరుసటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఏది ఏమైనా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం నుంచి తాగునీరు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్యం, విద్యారంగాలకు సరిపడా నిధులు కేటాయించాలని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాల నుంచి ఎవరైనా లబ్ధి పొందొచ్చు, కానీ ఇతర పన్ను చెల్లింపు దారులపై ప్రతికూల ప్రభావం ఏర్పడకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నగదు బదిలీ పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర ఐదు హామీలతో గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంగతిని ఆమె గుర్తుచేశారు. 'కర్ణాటకలో ఏం జరుగుతుందో చూడండి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల్లేవని చెప్పకుండా ఎన్నికల హామీలను తప్పనిసరిగా గౌరవించాలి' అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుషులపై బస్సు ప్రయాణ చార్జీలు రెట్టింపు చేయడం వల్ల కుటుంబాలపైనే భారం పడుతుందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఉచిత పథకాలపై నిజాయితీతో కూడిన చర్చ జరుగాలన్నారు. 'ఉచితాలపై మీరు నిజాయితీగా చర్చ పెట్టండి. మీరు ఇచ్చే ఉచిత పథకం ఆమోద యోగ్యం కాదని అంత తేలిక్కాదు. నేను అమలు చేసే సంక్షేమ పథకాన్ని సమర్థించుకోవాలి' అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుతోపాటు వివిధ విధాన నిర్ణేతలు తరుచుగా ఉచిత పథకాలు, సంక్షేమ పథకాల మధ్య తేడాలు చెప్పడం చాలా కష్టం అని చెబుతున్నారు.

## తనకెంతో ఇష్టమైన టీచర్గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజి తరువాయి..)



భారత రాష్ట్రపతిగా నేటితో రెండేళ్లు పూర్తి చేసుకున్న ద్రౌపది ముర్ము తనకెంతో ఇష్టమైన టీచర్గా అవతరించారు. కొత్తఢిల్లీలోని ప్రెసిడెంట్స్ ఎస్టేట్ లోని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయంలో కాసేపు ఉపాధా యురాలిగా మారిపోయారు. 9వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉత్సాహంగా గడిపారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణం లాంటి వంటి ముఖ్యమైన సమస్యలను చర్చించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి వివిధ మార్గాలను విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగానీటి సంరక్షణ, అడవుల పెంపకం ప్రాముఖ్యతను వివరించారు. ఎక్కువ మొక్కలు నాటాలని, నీటి వృథాను అరికట్టాలని, వర్షపు నీటి సంరక్షణ ద్వారా వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి) ప్రతిపాదనను ద్రౌపది ముర్ము గుర్తు చేశారు. అలాగే ప్రతీ విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్క నాటాలని పిలుపునిచ్చారు. వాయు కాలుష్యం గురించి కూడా ఆమె ప్రస్తావించారు. మీతో సంభాషించడం నిజంగా చాలా ఆనందాన్నించ్చిందనీ, మీ అందరి నుండి చాలా నేర్చుకునే అవకాశం తనకు లభించిందంటూ సంతోషాన్ని ప్రకటించారు.

## వైఎస్సార్సీపీ ఢిల్లీ ధర్నా విజయవంతం.. గన్నవరంలో జగన్కు ఘన స్వాగతం

(మొదటి పేజి తరువాయి..)



ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరినప్పటి నుంచి శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. హత్యలు, హత్యాచారాలు, దాడులు, వేధింపులు, విధ్వంస ఘటనలు పెరిగిపోయాయి. ప్రత్యేకించి వైఎస్సార్సీపీని లక్ష్యంగా చేసుకుని హింసాపర్వం కొనసాగింది. ఈ నరమేధాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకపోయింది. అదే సమయంలో.. వినుకొండ హత్యాఘటన, వైఎస్సార్సీపి ఎంపి.. మాజీ ఎంపీలపై దాడి ఘటన రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆపై కూటమి పాలన అరాచకాలపై గవర్నర్కు సైతం ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదు. దీంతో..

ఆగమనాలు

ఈ పరిస్థితుల్ని దేశం దృష్టికి తీసుకెళ్లాలని వైఎస్ జగన్ భావించారు. దేశ రాజధానిలో వైస్సార్సీపీ ధర్నాచేపట్టగా.. పలు జాతీయ పార్టీల సంఘీభావంతో అది విజయవంతం అయ్యింది. సమాజ్వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ థాక్రే వర్గం, ఆప్, అన్నాడీఎంకే.. తదితర పార్టీలు వైఎస్సార్సీపీ ధర్నాకు సంఘీభావం తెలిపాయి. ఆ సమయంలో చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏపీలో జరుగుతున్న రాజకీయ హత్యలను వైఎస్ జగన్ దేశ రాజధానిలో ఎండగట్టారు. వీడియో, ఫోటో సాక్ష్యాలతో జాతీయ నాయకులకు ఏపీలోని ఆరాచక పరిస్థితులను వివరించారాయన.

# తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఏమిచ్చారు?

(మొదటి పేజి తరువాయి..)



హామీలు ఇప్పటికీ అమలు కాకపోవటం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది.ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తోంది" అని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సభలో ప్రవేశపెట్టారు. జులై 4న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాని మోదీని కలిసి 12 అంశాలపై వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ అడిగిందేమిటి? జులై 4న ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిశారు. ఆ సందర్భంగా 12 అంశాలపై ప్రధానికి వినతిపత్రం అందించారు. అందులో నిధులు అవసరమైన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు, అవసరమైతే అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణకు తక్షణం ఐఐఎంను మంజూరు చేయాలి.

2010లో హైదరాబాద్‌కు మంజూరు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్టును పునరుద్ధరించాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ప్రస్తావించిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలి. సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణకు చోటు కల్పించాలి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లను తెలంగాణకు మంజూరు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద తెలంగాణకు ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలి. హైదరాబాద్-కరీంనగర్, హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గాల్లో ఎలివేటెడ్ కారిడార్‌లతో పాటు నగరంలో రోడ్ల విస్తరణకు అవసరమైన 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న మేరకు బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలి. భారత్‌మాల పథకం కింద సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణకు రాష్ట్ర వాటాగా అవసరమైన 50 శాతం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి. అలాగే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న ఆర్ఆర్ఆర్‌కు ఆమోదం ఇవ్వాలి. 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలి. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, తెలంగాణ సైబర్ బ్యూరో ఆధునికీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు, వాటిని అరికట్టడానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం నిధులు మంజూరు చేయాలి. కేంద్రం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాకును ఆ జాబితా నుంచి తొలగించి సింగరేణికి నేరుగా కేటాయించాలి. గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గు నిల్వల క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలోని కోయగూడెం బ్లాక్ 3, సత్తుపల్లి బ్లాక్ 3 గనులను కూడా సింగరేణికి కేటాయించాలి. రాష్ట్రానికి అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలి. వీటితోపాటు గత డిసెంబర్, ఈ ఏడాది మార్చిలో రేవంత్ రెడ్డి ప్రధానిని కలిసిన సందర్భంలో మెట్రో రెండో దశకు నిధులు ఇవ్వాలని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని కోరారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని అడిగారు. బడ్జెట్‌కు ఒక రోజు ముందు దిల్లీలో కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు రూ. 4 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్‌లను ఎంపిక చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరారు. వీటిల్లో ఏ ఒక్కటీ కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావనకు రాలేదు.

### బడ్జెట్‌లో తెలంగాణకు ఏం ఇచ్చారు?

తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.6,577 కోట్లను కేంద్రం వివిధ పథకాల ద్వారా తెలంగాణకు ఇచ్చింది. అయితే వాస్తవానికి రూ.14వేల కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఆ మేరకు కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన నిధులకు కోత పడిందని తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు రూ.122 కోట్లు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) కు రూ.10.84 కోట్లు, సింగరేణికి రూ.1600 కోట్లు, అటామిక్ మినరల్స్ రీసెర్చ్ డైరెక్టరేట్‌కు రూ.352 కోట్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.14,300 కోట్లు, పన్నుల వాటా కింద రూ. 26 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆర్థిక శాఖలోని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు. "తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అనడం అర్థరహితం. తెలంగాణ సహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వబోతోంది. శాఖల వారీగా చెప్పే బడ్జెట్‌లో దీనిపై స్పష్టత వస్తుంది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో చెప్పారు. అది సాధ్యం కాదని నిపుణుల కమిటీ తేల్చిన మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సమర్పించలేదు. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో 210 కిలోమీటర్లు తెలంగాణలో ఉంది" అని చెప్పారు.

### 'అన్ని రాష్ట్రాల పేర్లూ చెప్పలేరు'

తెలంగాణకు నిధుల కేటాయింపుపై ఉన్న వివాదంపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చిట్టెడి కృష్ణారెడ్డి బీబీసీతో మాట్లాడారు. "బడ్జెట్‌లో తెలంగాణ పేరును ప్రత్యేకంగా తీసుకోకపోయినా, విడిగా ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇస్తోంది. రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు నిధులిస్తోంది. గిరిజన యూనివర్సిటీకి భూసేకరణ, టెక్నికల్ ప్రక్రియ ముందుకు సాగలేదు. బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లూ చెబుతూ నిధులివ్వడం అన్నిసార్లూ సాధ్యం కాకపోవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం వంటి రంగాలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించింది. ఆ నిధులలో కచ్చితంగా తెలంగాణకు వాటా ఉంటుంది. అయితే, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రస్తావన తీసుకువచ్చినందున తెలంగాణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పి ఉంటే బావుండేది" అన్నారు.

# కాళేశ్వరంపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజి తరువాయి..)





భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. కాసేపటి క్రితమే ప్రాజెక్ట్ వద్దకు చేరుకున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా రిజర్వాయర్ సందర్శించారు. అనంతరం గురువారం రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ నేతల బృందం బస చేయనున్నారు. శుక్రవారం (రేపు) 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీలను వారు సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృందం పర్యటనకు వెళ్లనుండటంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

### బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నల వర్షం

మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కరీంనగర్ జిల్లాకు ఎన్ని టీఎంసీల నీటిని రైతులకు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. నాయకులు తమ జిల్లాలో ఉన్న లోయర్, మిడ్ మానేరు డ్యామ్ పరిశీలనకు వెళున్నారని తెలిపారు. 2టీఎంసీల నీటి కోసం తీసుకున్న ప్రణాళిక ఎందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు కాలేదని ప్రశ్నించారు. ఈరోజు(గురువారం) సెక్రటేరియట్ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రెండు టీఎంసీల నీరు రాలేదు కానీ రూ. 2 వేల కోట్లతో మూడో టీఎంసీ నీటి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

# గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ హామీలు నెరవేరడం అంతే నిజం.. బండి సంజయ్ ఎద్దేవా

(మొదటి పేజి తరువాయి..)



ఢిల్లీ: గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం కూడా అంతే నిజమనేదానికి ఇవాల్టి బడ్జెట్ నిదర్శనమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? .. 6 గ్యారంటీలు ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా అని విమర్శించారు. అప్పులు ఉన్నందున హామీలు అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పులు ఉన్నాయన్న విషయం ముందే తెలిసి కూడా ఆరు గ్యారంటీలు ఎందుకు ఇచ్చారని అడిగారు. ఇప్పుడు వాటికి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బద్నాం చేయాలని అనుకుంటున్నారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడా ఆదాయం ఎక్కడి నుంచి సమకూ ర్చుకుంటారో బడ్జెట్‌లో లెక్కా పత్రం చూపించ కపోవడం విడ్డూరమని విమర్శించారు. సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రుణ మాఫీ వల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుందని బండి సంజయ్ అన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుంచి తొలగిస్తారా? లేదా? చెప్పాలని నిలదీశారు. ఏడాదిపాటు నష్టపోయిన రైతు భరోసా, రూ.500 పంట బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉంటే.. 39 లక్షల మందికే గ్యాస్ సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం దారుణమని అన్నారు. 50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో కేంద్ర నిధులున్నాయని బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విడ్డూరం అని అన్నారు. బడ్జెట్‌లోని చివరి పేజీలో ప్రస్తావించిన మహాత్ముడి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులకు.. మీరిచ్చిన అలవి కాని హామీలకు మధ్య ఉన్న అంతరాన్ని గ్రహించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాబోయే ఐదేళ్లలో కూడా అమలు చేయడం అసాధ్యమని బడ్జెట్‌లోనే తేలిందన్నారు. బడ్జెట్‌లో ఏ ఒక్క నియోజకవర్గం ఊసే లేదని.. సీఎం సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు రాలేదని రాష్ట్రానికి ఘోర అన్యాయం ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్‌లో ఏ ఒక్క జిల్లా, నియోజకవర్గ ప్రస్తావన చేయలేదు కదా.. దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో పేరు ప్రస్తావించ కపోయినంత మాత్రాన ఆ ప్రాంతాలకు అన్యాయం చేసినట్లా? రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తారా? అని మండిపడ్డారు.

# తెలంగాణ బడ్జెట్.. కేటాయింపులు..

(మొదటి పేజి తరువాయి..)



అలాగే, బడ్జెట్‌లో ఏ పథకానికి ఎంత నిధులు కేటాయించారు.. ఈ శాఖకు ఎన్ని నిధులు కేటాయించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో వివరించారు ఆర్థిక మంత్రి భట్టి.. తెలంగాణ బడ్జెట్ 2024-25 పూర్తి వివరాలివే.. తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ : రూ.2,91,191 కోట్లు. రెవెన్యూ వ్యయం - రూ.2,20,945 కోట్లు మూలధన వ్యయం - రూ.33,487 కోట్లు తెలంగాణ తలసరి ఆదాయం - రూ.3,47,299 తెలంగాణ ఏర్పాటు నాటికి అప్పు - రూ. 75,577 కోట్లు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి అప్పు - రూ. 6.71 లక్షల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 42 వేల కోట్ల బకాయిలు చెల్లింపు. వివిధ రంగాలకు కేటాయింపులు కోట్లలో.. వ్యవసాయం, అనుబంధ ్రంగాలకు- రూ. 72,659 హార్టికల్చర్ - రూ. 737 పశుసంవర్ధక శాఖ - రూ. 19,080 మహాలక్ష్మి ఉచిత రవాణా - రూ. 723 గృహజ్యోతి రూ. 2,418 ప్రజాపంపిణీ వ్యవస్థ - రూ. 3,836 పంచాయతీ రాజ్ - రూ. 29,816 మహిళా శక్తి క్యాంటిన్ - రూ. 50 హైదరాబాద్ అభివృద్ధి- రూ. 10,000 జీహెచ్ఎంసీ - రూ. 3,000 హెచ్ఎండీఏ - రూ. 500 మెట్రో వాటర్ - రూ. 3,385 హైడ్రా - రూ. 200 ఏయిర్పోర్ట్‌కు మెట్రో - రూ. 100 ఓఆర్ఆర్ - రూ. 200 హైదరాబాద్ మెట్రో - రూ. 500 ఓల్డ్ సిటీ మెట్రో - రూ. 500 మూసీ అభివృద్ధి - రూ. 1,500 రీజినల్ రింగ్ రోడ్డు - రూ. 1,500 స్త్రీ, శిశు సంక్షేమం - రూ. 2,736 ఎస్సీ, ఎస్టీ సంక్షేమం - రూ. 17,000 మైనారిటీ సంక్షేమం - రూ. 3,000 బీసీ సంక్షేమం - రూ. 9,200 వైద్య ఆరోగ్యం - రూ. 11,468 విద్యుత్ - రూ. 16,410 అడవులు, పర్యావరణం - రూ. 1,064 ఐటి - రూ. 774 నీటి పారుదల - రూ. 22,301 విద్య - రూ. 21,292 హోంశాఖ - రూ. 9,564 ఆర్ అండ్ బి - రూ. 5,790

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో కలిసిన ఐటీడీఏ జేఏసీ



పోలవరంజూలై 25 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఐటీడీఏ జేఏసీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఎమ్మెల్యే కలిసి జేఏసి సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు అమరావతిలో కలిశారు వారి సమస్యలు పరిష్కరించాలని వినత పత్రం అందజేశారు టీచర్స్ యూనియన్ నాయకులు ఐటీడీఏ కేఆర్ పురం టీచర్ ఆధ్వర్యంలో మంత్రి



గుమ్మడి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కలవటం జరిగింది, కలిసి ఎంఎల్ఏ చిర్రి. బాలరాజు ఆధ్వర్యం నైట్ డ్యూటీలు, టర్న్ డ్యూటీల సమస్యలు. జిల్లా పరిషత్ మున్సిపల్ స్కూల్స్ లో భాషా పండితులు, జీవో నెంబర్ స్థానం లో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయమని మంత్రి ని కోరటం. జరిగింది జీవో నెంబర్:3 విషయం పైన ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రకటన చేయవచ్చని మంత్రి తెలిపినారు. వివిధ సమస్యలు పై కూడా దృష్టి సారించి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జేఏసీ నాయకులు టీచర్స్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఇతర నాయకులు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,జూలై 25 జనం రిపోర్టర్ :శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు బోయినపల్లి వినోద్, స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో సీనియర్ కాంగ్రెసు నాయకులు యం.అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు..

## ఏ.పీ. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రకాశం జిల్లా మీద ఫిర్యాదు చేసిన షేక్. కాలేషా...



పొదిలి జూలై 25 జనం రిపోర్టర్ : గురువారం విజయవాడ గొల్లపూడి లో ఉన్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్. . పద్మావతి గారిని కలిసి ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు అకౌంటెంట్ కట్టా రాజేష్ బాబు మీద ఫిర్యాదు చేసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు...

**వివరాలలోకి వెళితే...**

ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఒంగోలులో అకౌంటెంట్ గా పదోన్నతి పొందిన కట్టా రాజేష్ బాబు కి సంబంధించిన సదరం సర్టిఫికెట్ మీద విశాఖపట్నం ఐ. రీజనల్ మెడికల్ బోర్డు వారి ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరిపించమని కోరటం జరిగింది. ఒంగోలులోని వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో నకిలీ సదరం సర్టిఫికెట్లు తెచ్చుకొని ఉద్యోగాలు మరియు పదోన్నతులు పొందుతున్నారు. వారికి డి. ఎం. హెచ్. ఓ. లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ విచారణల పేరుతో జాప్యం చేస్తూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ప్రకాశం జిల్లా గత కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ గారు కట్టా రాజేష్ బాబు కు సంబంధించిన సదరం సర్టిఫికెట్ మీద విశాఖపట్నం రీజనల్ మెడికల్ బోర్డు వారి చేత వైకల్య నిర్ధారణ పరీక్షలు జరిపించమని ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ వారి ద్వారా ఆదేశించగా వారు డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్. సురేష్ కుమార్ గారికి సంబంధిత కలెక్టర్ గారి ఆదేశాలను పంపడం జరిగింది. అయినా నేటికీ కట్టా రాజేష్ బాబు సదరం సర్టిఫికెట్ మీద వైకల్యం నిర్ధారణ పరీక్షల కోసం విశాఖపట్నం వారికి పంపించకుండా జాప్యం చేస్తున్నారు. ఈ విషయాన్ని చెప్పగానే స్పందించిన డైరెక్టర్ మెడికల్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గారు దీని మీద విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ధూపాటి. రమణయ్య, బత్తుల సాయికుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## ఎంపీ దగ్గుపాటి పూరందేశ్వరి ని కలిసిన మాజీ జడ్పిటిసి జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్



చిలుగుమిల్లిజూలై 25 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు గడ్డమడుగు రవికుమార్ ఏజెన్సీ మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆయన కోరారు ఎంపీ సానుకూలంగా స్పందించారు ఏజెన్సీ మెట్ట ప్రాంతం రైతులను ఆదుకోవాలి ఏజెన్సీ మెట్ట ప్రాంతాలలో పండించే పామాయిల్ ,వర్జినియా పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ,రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి గతంలో రాజమండ్రిలో కోరినట్లు మాజీ జెడ్పిటిసి, ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మ డు గు రవికుమార్ తెలిపారు .గురువారం జీలుగుమిల్లిలో ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని ,ప్రస్తుతం వర్జీనీయ పొగాకు ధరలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆమెకు వివరించడం జరిగిందని తెలిపారు. వర్జినియా పొగాకు ధరలు ఇలాగే ఉండేటట్లు చూడాలని కోరమని అన్నారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ ప్రతి రైతుకు సబ్సిడీపై ఇచ్చి రైతుల అభివృద్ధికి తోడ్పడాలని ఆమెను కోరినట్లు తెలిపారు. ఎంపీ ని కలిసిన పోలవరం ,చింతలపూడి, గోపాలపురం ఎమ్మెల్యేలు సిర్రి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, మద్దిపాటి వెంకట్ రాజు ఉన్నారని తెలిపారు. రానున్న రోజులలో రైతు నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కూడా కలవనున్నట్లు ఆయన తెలిపారు.

## శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం

### పట్టించుకోని అధికార యంత్రాంగం..!!



వికారాబాద్ జిల్లా ధరూర్ జూలై 25 జనం రిపోర్టర్ : ధారూర్ మండల పరిధిలోని అవుసుపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి భవనం కొత్తగా నిర్మితమైన కూడా శిథిలావస్థలో ఉన్న పాత భవనంలోనే కొనసాగిస్తున్నారు కొత్త భవనం నిర్మించిన కాంట్రాక్టర్ కొత్త భవనానికి తాళం వేయడంతో పాత భవనంలోనే ఇలా కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి కొత్త అంగన్వాడి భవనాన్ని అప్పగించాల్సిందిగా బాల బాలికల తల్లి తండ్రులు కోరుతున్నారు.

## ఎస్సీ గురుకుల కళాశాలల్లో స్పాట్ కౌన్సెలింగ్..

# 26, 27 తేదీల్లో ఖాళీ సీట్ల భర్తీ

వికారాబాద్ జూలై 24 జూలై 25 జనం రిపోర్టర్ :రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జూనియర్, ఒకేషనల్ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకోసం ఈ నెల 26, 27 తేదీల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గురుకుల సొసైటీ కార్యదర్శి వర్షిణి తెలిపారు. 26న బాలికలకు, 27న బాలురకు ఉదయం 9గంటల నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. స్పాట్ కౌన్సెలింగ్ సంబంధిత రీజియన్ల పరిధిలోని బాలికలకు లక్షెట్టిపేట, చింతకుంట, వరంగల్ వెస్ట్, టేకులపల్లి, చేవెళ్ల, మెదక్, మహబూబ్‌నగర్ (రామిరెడ్డి గూడెం), ధర్మారం, నిడమనూరు, వలిగొండ బాలికల విద్యాసంస్థల్లో, బాలురకు బెల్లంపల్లి, పెద్దపల్లి, వర్ధన్నపేట, తిరుమలాయపాలెం, కందుకూరు, హత్నూర యూజీ, జేపీనగర్, భిక్నూరు, అనుముల, భువనగిరి బాలుర కళాశాలల్లో అడ్మిషన్లు జరుగుతాయన్నారు.

## అక్రమ ఇసుకలో అందరికి భాగముందా...?

- ఇది అధికారులు చెబుతున్న మాటలు
- రాత్రి పూట యదేచ్చగా అక్రమంగా ఇసుక తరలింపు
- ఒక ట్రాక్టర్ కి 500 రూపాయిలు చొప్పున లంచంగా అధికారులకు ఇస్తున్నారట
- నిద్రమత్తులో వ్యవహరిస్తున్న ఎస్ ఈ బి అధికారులు



జూలై 25 జనం రిపోర్టర్ : ఆమదాలవలస మండలం లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా నిత్యం జరుగుతూనే ఉంది. పాతూరు, నిమ్మతుర్లవాడ గ్రామంలో నుంచి నదీ పరివాహక ప్రాంతంలో అనుమతులు లేకుండా రోజుకి ఐదు లేదా ఆరు ట్రాక్టర్లలో ఇసుక తరలింపు జరుగుతుందని స్థానిక వాసులు తెలిపారు.అక్రమంగా తవ్విన ఇసుకను తురక పేట, కొర్లకోట, చీమల వలస గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లో నిత్యం అమ్మకాలు జరుగుతున్నాయని గృహ నిర్మాణదారులు తెలిపారు. ఓ వెంచర్ లో అక్రమంగా తరలించిన ఇసుకను డంపు చేసి అవసరమైనప్పుడల్లా స్థానికులకు అమ్ముతున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా అవుతున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక వైపు పోలీసులు అధికారులు ఎవ్వరూ ఆ ప్రాంతాల వైపు రాకుండా అందరికీ మామూళ్ల రూపంలో పంపుతున్నట్టు నిర్వాహకుడు బాహాటంగానే చెబుతున్నాడని ఆరోపణ బాగా వినిపిస్తున్నాయి. అలాగే నిర్వాహకుడు చెబుతున్నాడు పోలీసులు దాడులు చేసేందుకు వస్తుంటే ముందస్తుగానే సమాచారం పంపేలా అధికారులు చేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఎస్ఈబీ పోలీసులు, పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని చుట్టుపక్క గ్రామంలో ఉన్న ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుకను జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఫలాలు అందేలా చర్యలు....

- క్షేత్రస్థాయి ధృవీకరణ ద్వారా ధరణి సమస్యలు పరిష్కరించాలి...
- పి.హెచ్.సి సెంటర్ లలో ప్రసవాలు జరిగేలా చర్యలు...
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ : ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సందర్శించిన కలెక్టర్, ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యువల్ చేయాలని, రుణ మాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ క్షేత్రస్థాయి ధ్రువీకరణ ద్వారా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు కేటాయించి , వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముత్తారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, పంచాయతీ కార్యదర్శి విధులు తదితర అంశాల పై సూచనలు జారీ చేశారు. ముత్తారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రసవాలను నిర్వహించాలని, ప్రస్తుత నెల ప్రసవం జరిగే మహిళలను మ్యాపింగ్ చేసుకోని ఫాలో అప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పీ.హెచ్.సీ ద్వారా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్, ముత్తారం తహసిల్దార్ సుమన్, సింగల్ విండో చైర్మన్ యాదగిరి రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి సింగ్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి.వేణుమాధవ్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. వరలక్ష్మి, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ప్యాక్స్ సీఈఓ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## తామరాడ హై స్కూల్, బోర్డు స్కూల్ లలో సొంత నిధులతో స్టేజి ఏర్పాటు చేయనున్న మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్



కాకినాడ జిల్లా, కిర్లంపూడి,జూలై 25 జనం రిపోర్టర్ : కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తామరాడ మాజీ సర్పంచ్ అనుకూల శ్రీకాంత్ గ్రామంలోని హైస్కూల్ లోను, బోర్డు స్కూల్ లోను తన సొంత ఖర్చులతో స్టేజీల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సరైన స్టేజీలు లేక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఈరోజు వారు ఇబ్బందులు తొలగించేందుకు రెండు స్కూల్స్ లోనూ స్టేజీల ఏర్పాటుకు శంకుస్థాపన చేసి నా సొంత ఖర్చులతో నిర్మాణం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తామరాడ ఎంపీటీసీ సభ్యులు గోకాడ రాజా, పంచాది నానాజీ, గంధం కృష్ణ, సారా ప్రకాష్ రావు, ఉల్లి సురేష్, జి సత్తిబాబు, పలికెల పల్లా రావు, వై వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం



రాజవొమ్మంగి, జూలై 25 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని 11కేవి జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్లు మరమ్మతులు,లైన్లు పై అనుకొనియున్న చెట్లు కొమ్మలు తొలగింపు(ట్రీ కటింగ్ ) కారణంగా మండలంలోని అమీనాబాద్, చెరుకుంపాలెం, చికిలింత,జడ్డంగి, లోదొడ్డి, మారేడుబాక, వాతంగి ,వంచంగి పంచాయతీలకు సంబంధించిన గ్రామాలకు శుక్రవారం ఉ.08.00 గం. నుండి మధ్యాహ్నం1.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలుపుతూ విద్యుత్ వినియో గదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకర రావు తెలియజేశారు

## చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం విఫలం....

### శ్రమ దోపిడికి గురవుతున్న ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు.....

చిలుక శంకర్ ప్రధాన కార్యదర్శి పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు ఐఎఫ్టియు...




రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ :గురువారం ఆర్ఎఫ్సిఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పెద్దపెల్లి జిల్లా కాంటాక్ట్ కార్మికుల సంఘం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మిక అమలు అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి సిలక శంకర్ మాట్లాడుతూ. రామగుండం ఎరువుల కర్మాగారంలో గత నాలుగు సంవత్సరాలుగా వివిధ కేటగిరీలలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారు.ఈ కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆర్.ఎస్.సి.ఎల్ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ప్రధానంగా లోడింగ్, అన్లోడింగ్ లో బ్యాగర్స్ అండ్ స్టీచర్స్ కార్మికులకు సమయపాలన లేకుండా ఏ సమయానికి రేకు వస్తుందో తెలియని పరిస్థితి అర్ధరాత్రి వెళ్లాల్సిన పరిస్థితి నడుస్తోంది. ఎలాంటి సేఫ్టీ సౌకర్యాలు లేకుండా కాంట్రాక్టు కార్మికులతో పనులు చేపిస్తున్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కార్మికుల శ్రమతో అధిక లాభాలు వస్తున్న కూడా కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు.కార్మికుల కు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఎట్టి చాకిరి చేపిస్తున్నారు.ఈ కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్ తో మాట్లాడి కార్మికులకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచ్ నాయకులు తిప్పని రాంకీ , కే రూపేష్, పయ్యావుల శ్రీకాంత్, బైరీ రాకేష్, చింతల ప్రవీణ్, ఆవుల రాకేష్, మిట్ట వేణు, ఆకుల అనిల్. తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపిలో రెండు లారీలు డికొని కాలును పోగొట్టుకోన్న యాదండ్ల శ్రీకాంత్ నీ పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ : అంతర్గాం మండల పరిధిలోని మూర్మూర్ గ్రామంలో రామగుండం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక నేత కౌశిక హరి పర్యటించారు. గత కొన్ని రోజుల క్రితం యాదండ్ల శ్రీకాంత్ అనే లారీ



డ్రైవర్ కి మంచిర్యాల జిల్లాలోని ఓసిపిలో రెండు లారీలు డికొని ,ప్రమాదం జరిగిన సంఘటనలో శ్రీకాంత్ ఒక కాలును పోగొట్టుకోని అనేకమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు అని తెలిసి, వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల గోడు విన్న కౌశిక హరి అతి తొందరలోనే సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి, ఆర్థిక సహాయము అందించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. కాగా కార్మిక నాయకులు కౌశిక హరి మూర్మూర్ గ్రామ పర్యటన సందర్భంగా గాలెంకి ప్రసాద్ తన స్వగృహంలో కార్మికు నాయకునికి పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి నాయక్, మాజీ ఎంపీటీసీ శరణ్య మధుకర్ రెడ్డి, గాలేంకి ధరంగుల కుమార్, బోనగిరి కుమార్, బంటి ప్రసాద్, ఓలెపు మల్లేష్, రాపాక సమ్మయ్య, రవి ,మూర్మూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూలక్ష్మి ,మహాలక్ష్మి బొడ్రాయి ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న- బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ :అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో వేద బ్రాహ్మణులు కమ్మల సత్యనారాయణ శర్మ, శశిధర్ శర్మ, పనిధర్ శర్మ ,సుమంత్, కిరణ్, హరీష్ వేద బ్రాహ్మణులు బొడ్రాయి గ్రామదేవతలు పోచమ్మ అమ్మవారి కొలుపు బొడ్రాయి పూజలు నిర్వహించడం జరిగింది, అలాగే రెండు రోజులు జరిగిన పూజ కార్యక్రమంలో కుంకుమార్చన, శాంతి సౌస్తిక హోమం, గ్రామ బలిహరణ మండట బలిహరణ ,పూర్ణహితి, ఆవామృతం, గృహణ ఆశీర్వాదాచనం, అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు, రామగుండం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక నేత కౌశిక హరి పోచమ్మ అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.ఈసందర్భంగా అమ్మవారి కొలుపు నిర్వాహకులకు పదివేల రూపాయలను కార్మిక నేత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌశికారి విరాళంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ దేవతలు పోచమ్మ అమ్మవారు ఈగ్రామాన్ని చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండి ఈ గ్రామంలోని రైతులు, రైతు కూలీలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామస్థులు, కార్మిక నాయకులు కౌశిక హరిని పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భానోతు తిరుపతి నాయక్, రాయదండి ఎంపీటీసీ శరణ్య మధుకర్ రెడ్డి, గాలేంకి ప్రసాద్ , ఓలెపు మల్లేష్, రాపాక సమ్మయ్య, రవి, ఎల్లంపల్లి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రనికి బడ్జెట్ కేటాయించాలి....

ఐఎఫ్టియు ఈదునూరి రామకృష్ణ, ఈసంపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో నిరసన....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ :గురువారం స్థానిక తిలక్ నగర్ సెంటర్ లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు బడ్జెట్ కేటాయంచక పోవడన్ని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఐఎఫ్టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు ఈదునూరి రామకృష్ణ ,ఈసంపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రానికి తలమానిక మైన సింగరేణి లాబాలలో దివిడెండ్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లు తీసుకుంటున్న కార్మికుల సౌకార్యాల కోసం, కొత్త బావుల కోసం ఎలాంటి బడ్జెట్ కేటాయించక పోవడం,అలాగే లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గం కాంట్రాక్ట్ వర్కర్లు స్కీం, వర్కర్లు కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వ దృష్టిలో లేకుండా పోయారని వారు వాపోయారు.ఎన్నికలకు ముందు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తం అని ,కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పని సమాన వేతనం అమలు చేస్తాం అని, ఎన్నికల ముందు నమ్మబలికిన ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ లో పెట్టకపోవడం సరికాదని వారు అన్నారు.అలాగే విద్యార్థులకు కూడా ఎలాంటి బడ్జెట్ కేటాయంచకపోవడం సరి కాదని వారు అన్నారు. బడ్జెట్ లో వెంటనే కొత్త బావులకు అనుమతులు, బడ్జెట్ కేటాయించాలని,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, విద్యార్థులకు 30%బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి మల్లేష్, స్వామి, భూషణం, ప్రసాద్, శేఖర్, దేవయ్య, మైపాల్, మనోజ్, రాజు, పద్మ, అవినాష్, రమేష్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం దాదాపు

## 22 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరంజూలై 25 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ ను అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి అడిగిన వెంటనే దాదాపు 22 కోట్లు పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం విడుదల చేయించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గ పంచాయతీ నిధులు మంజూరు చేయటం జరిగింది. బాలరాజు మీకు ఏది అవసరమైన అభివృద్ధి కోసం మీ వెంట మేము ఉంటామని హామీ ఇవ్వటం జరిగింది. పోలవరానికి మొదటి ప్రయారిటీ ఇస్తాం అని మాటిచ్చారు. మొన్న వచ్చినటువంటి వరదలకు బాలరాజు చేసిన సేవలను అభినందించారు. 22 కోట్లు పంచాయతీ నిధులు ఇచ్చినటువంటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు అలాగే ఎమ్మెల్యే చిర్రి బాలరాజును రానున్న రోజుల్లో నియోజకవర్గ అంతట అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కూటమి నాయకులు కలిసికట్టుగా పనిచేసి గిరిజన గ్రామాలు రాకపోకలు లేక రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సమస్య అన్ని పరిష్కరించుకొని ఎమ్మెల్యే చిర్రి బాలరాజును అలాగే నియోజకవర్గ అధికారులు అందరూ కూడా ఎమ్మెల్యేకి సహకరించి అభివృద్ధి దిశగా ఉండాలని కోరుకుంటున్నారు చిర్రి బాలరాజును అత్యున్నత స్థానంలో మనందరం నియోజకవర్గ ప్రజానీకం కలిసికట్టుగా పనిచేసే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పోలవరం నియోజకవర్గం ప్రజానీకం



## పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించండి
### జేసి డా. అభిషేక్



ఎటపాక జూలై 25 జనం రిపోర్టర్ : ఎటపాక/ చింతూరు జులై 25 :- వరద ముంపు గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వ హించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జే. అభిషేక్ గౌడ్ ఆదేశించారు. గురువారం ఎటపాక మండలంలోని టిపి వీడు, నెల్లిపాక, గన్నవరం గ్రామాలలోని వరద ముంపు బాధితుల పునరావాసం కేంద్రాలు పరిశీలించి నిత్యవసర వస్తువులు సక్రమంగా అందినదీ లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల పునరావాస కేంద్రాల్ల, ఆయా గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, అంటువ్యాధులు ప్రభాలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వరదల సమయంలో నదీ పరివాహక ప్రాంతాలలోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పునరవాస కేంద్రాలలోని ఆయా గ్రామాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జేసి సూచించారు. ఈ పర్యటనలో తాసిల్దార్ శేఖర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ లో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క...

-సబ్బండ వర్ణాల వారికి అనుగుణంగా జన రంజకమైన బడ్జెట్.....

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ :గురువారం తెలంగాణ అసెంబ్లీ వర్షకాల సమావేశాల్లో భాగంగా మూడవ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మాత్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ సబ్బండ వర్ణాల వారిని అందరిని కలుపుకొని పోయే విధంగా జన రంజకమైన బడ్జెట్ ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టినదని ,కాంగ్రెస్ పార్టీ సామాన్యులందరికీ లబ్ధి చేకూరే విధంగా ఈ బడ్జెట్ ఉపయోగ పడబోతున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ సభాపతి సమక్షంలో ఏకగ్రీవంగా మద్దతు తెలపడం జరిగినది.

## విజ్ఞాన్స్ వర్సిటీ లైబ్రేరియన్‌కు అయ్యంకి వెలగా పురస్కారం.




పొన్నూరు జూలై 25 జనం రిపోర్టర్ :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయ అధికారిణి ఆచంట రజనీకుమారికు గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా వెంకటప్పయ్యల పేర్లతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గ్రంథాలయ పురస్కారం అందుకున్నారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ అన్నమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కేజీ శంకర్, డాక్టర్ ఆరేటి కృష్ణకుమారీలు చేతుల మీదుగా గ్రంథాలయ పురస్కారంతో పాటు రూ.10 వేల నగదు బహుమతిని అందుకున్నారని వెల్లడించారు. ఆచంట రజనీకుమారి గడిచిన 28 సంవత్సరాలుగా లైబ్రేరియన్‌గా ఎంతో విలువైన సేవలు అందించారని, వర్సిటీలో డిజిటల్ లైబ్రరీను ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులకు అవసరమైన పుస్తకాలను, పరిశోధన పత్రాలను అందజేయడంలో చేసిన కృషికి గాను ఈ పురస్కారం లభించిందన్నారు. ఎన్‌టీర్ విజ్ఞాన్స్ వర్సిటీ లైబ్రరీలో 1,15,000 పుస్తకాలు, 2 లక్షల ఈంబుక్స్ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఏపీఎల్‌ఏ శాశ్వత సభ్యురాలిగా గుర్తింపు పొందటంతో పాటు అనేక విశ్వవిద్యాలయాల్లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని గ్రంథాలయ అభివృద్ధిపై అనేక పత్రాలను సమర్పించారని తెలియజేసారు. అంతేకాకుండా యూనివర్సిటీలో ఒక జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, 4 జాతీయ వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించారని వెల్లడించారు. అయ్యంకి వెలగా పురస్కారం అందుకున్న ఆచంట రజనీకుమారి మాట్లాడుతూ పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా వెంకటప్పయ్యల పేర్ల మీదుగా ఇచ్చే గ్రంథాలయ పురస్కారానికి ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ పురస్కారాన్ని అందుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం నా మీద మరింత బాధ్యతను పెంచడంతో పాటు గ్రంథాలయాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రంథాలయ సేవలను మరింత చేరువ చేస్తానని హామీనిచ్చారు. అనంతరం గ్రంథాలయ పురస్కారం అందుకున్న ఆచంట రజనీకుమారిను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంలో అతివలపై హింసాత్మక ఘటనలు ఆందోళనకరం....

## కోడిపుంజుల జ్యోతి పి.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు....




రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ :గురువారం ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది.ఈ ప్రెస్ మీట్ లోప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి హాజరై మాట్లాడుతూ. స్త్రీలపై జరుగుతున్న అనేక దోపిడీ, వివక్ష, ఆర్థిక, భౌతిక, సామాజిక, దాడులహింస, నిరవధికంగా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని, స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమభాగం కోసం గత అర్ధ శతాబ్దంలో పి.ఓ.డబ్ల్యు అనేక బహుముఖ పోరాటాలు నిర్వహించిందని, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పి.ఓ.డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పార్లమెంటులో చట్టం చేసినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం పెరిగిపోయిందని, మహిళా మల్లాయోధుల పై బిజెపి ఎంపీ "బ్రీజ్ భూషణ్" వేధింపులకు పాల్పడ్డారని, లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని,ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు.మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి.ఏ.ఏ, ఎన్.ఆర్.సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని, ఒకే దేశం,త ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచి వేస్తుందని దుయ్యబట్టారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలు రూపొందిం చుకోవడానికి ఈనెల 28వ. తేధీన గోదావరిఖని ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో జరిగే "జిల్లా 7వ. మహాసభలను జరుపు కుంటున్నాం కాబట్టి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని మహిళలు మహిళా కూలీలు, మరియు మహిళా ఉద్యోగులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్ లో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చిలుక శంకర్, పి.ఓ. డబ్ల్యు అధ్యక్షురాలు, బి సరోజన, ప్రధాన కార్యదర్శి పి కవిత, ఐఎఫ్టీయు నాయకులు ఆర్ రాయమల్లు, బి బుచ్చన్న పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



టీ. నర్సాపురం జూలై 25 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జిల్లా బిజెపి నాయకులు పోలవరం లో బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసి ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అమరావతికి నిర్మాణానికి దాదాపు 15 వేల కోట్లు కేటాయించడంపై పోలవరం ప్రాజెక్ట్ నిధులు మంజూరు చేయడం బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు, పోలవరం ఏటిగట్టు సెంటర్లో బిజెపి మండల కన్వీనర్ కమిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం వెంకటలక్ష్మి , కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టి .నరసాపురం మండలం నుండి జట్ల రాంబాబు బిజెపి జిల్లా కార్యదర్శి, మల్లెపాటి హరిబాబు, టి .నరసాపురం మండల ప్రెసిడెంట్, రాయల మహేష్, ఎస్సీ మోచ్ జిల్లా సెక్రటరీ, బండారు వీరస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, మక్కిన శ్యాంసుందర్, కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కి అధిక ప్రాధాన్యత కి అభినందనలు తెలుపుతూ పోలవరం ప్రాజెక్టు వద్ద నరేంద్ర మోడీ కి పాలఅభిషేకం చెయ్యడం జరిగింది



## పోయిన నగదు బాధితులకు అప్పగింత



నందలూరు,జూలై 25 జనం రిపోర్టర్ :స్థానిక బస్టాండ్ కూడలిలో పోగొట్టుకున్న నగదు ను బాధితులకు పోలీసులు అప్పజెప్పిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ కడపకు చెందిన మల్లు దివాకర్ తిరుపతి నుండి కడప కు కార్ లో వెళ్తూ నందలూరులో టీ తాగేందుకు దిగుతుండగా కారులో ఉన్న 90 వేల రూపాయల నగదు పర్సు కింద పడిపోయింది. అది గమనించని వారు కడపకు వెళ్లి చూసుకోగా డబ్బున్న పర్సు కనబడకపోవడంతో నందలూరుకు వచ్చి పోలీసులను ఆశ్రయించగా వారు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక వ్యక్తికి ఆ పర్సు దొరికింది. దీంతో అతనిని గుర్తించి ఆ వ్యక్తి నుండి నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్, పోలీసులు దిలీప్ కుమార్, మహేంద్ర, పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న బి థర్మల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన, 22వ. డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత....



రామగుండం జూలై 25 జనం రిపోర్టర్ : రామగుండం పట్టణంలోని 22వ. డివిజన్ అయోధ్య నగర్ లో ఎం.పి.పి.ఎస్ బి థర్మల్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్లిన కవితా దేవి , శాంత టీచర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం ఎం.పీ.పీ.ఎస్ బీ థర్మల్ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు దేవిక ఆధ్వర్యంలో నిర్వ హించగా, ముఖ్య అతిథిగా 22వ. డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత విచ్చేసి బదిలీపై వెళ్తున్న కవితా దేవి , శాంతా టీచర్లను శాలువాలతో సత్కరించారు అనంతరం కౌశిక లత మాట్లాడుతూ. గత 13 సంవత్సరాలుగా పాఠశాల ప్రారంభం నుండి ఉపాధ్యాయులుగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు అనేక నైపుణ్య కార్యక్రమాలతో విద్యా బోధనను అందించి, విద్యార్థులను చక్కదిద్దిన ఉపాధ్యాయులు మా డివిజన్ పాఠశాలల నుండి ఇతర ప్రాంత పాఠశాలలకు వెళ్లడం చాలా బాధాకరంగా ఉందని ,అయినప్పటికీ వారు వెళ్లే పాఠశాలలో కూడా అక్కడి విద్యార్థులను విద్యాభ్యాసంలో ముందు నడుపుతారని, ఆశాభావాన్ని కార్పొరేటర్ కౌశిక లత తెలిపారు. అనంతరం పాఠశాల మాజీ ఎస్ ఎం సి చైర్మన్ కుక్క గంగా ప్రసాద్ మాట్లాడుతూ. కవితా దేవి గతంలో ఈ పాఠశాల, బి థర్మల్ జెన్ కో విద్యుత్ కేంద్రం ఆవరణలో ఉండేదని, అక్కడినుండి గత 13 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇక్కడ పాఠశాలలను నిర్మించడంతో కవితా దేవి ఇక్కడికి రావడం జరిగిందని, పాఠశాల ప్రారంభమైనప్పటికీ సరైన రోడ్డు లేకపోవడం, పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని గ్రహించి, మేమందరం పలుమార్లు అధికారులతో మాట్లాడి చుట్టూ ప్రహరీ గోడ , రోడ్డు వేయించుకోవడం , అదనపు తరగతి గది లాంటి పాఠశాలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వర్తించడం జరిగిందని, ఇప్పుడు కవితా దేవి పాఠశాలను వదిలి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని, అకుంఠిత దీక్షతో పాఠశాల అభివృద్ధికి చాలా కృషి చేశారని గంగా ప్రసాద్ అన్నారు.నూతనంగా విచ్చేసిన ఎం.పీ.పీ. ఎస్. బి థర్మల్ పాఠశాల హెచ్ ఎం దేవికను కార్పొరేటర్ కౌశిక లత , కుక్క గంగా ప్రసాద్ శాలువాతో సత్కరించి స్వాగతించారు. అనంతరం పాఠశాలను వదిలి వెళ్తున్న ఉపాధ్యాయురాలు కవితా దేవి, శాంత టీచర్లు పాఠశాలకు "వై ఫై" స్పీకర్ను బహూకరించారు. అలాగే విద్యార్థులకు పెన్నులు ,పెన్సిల్లు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంట రామన్న , రజిత , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సనా బేగం , విద్యార్థులు , విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీపీ చిలుక రవీందర్



చొప్పదండి, జూలై 25 జనం రిపోర్టర్ : తక్కువ ప్రీమియాలతో ఎక్కువ బెనిఫిట్స్ ని అందించే పోస్టల్ సేవలను సద్వి నియోగ పరుచు కోవాలనీ, పోస్ట్ ఆఫీస్లు కల్పిస్తున్న బీమా మరియు పొదుపు సౌకర్యాలను ప్రజలు ఉపయో గించుకొని, పోస్టల్ వ్యవస్థను బలపరు చుకోవాలని మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో గురువారం రోజున పోస్టల్ సేవపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.కార్యక్రమములో నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ....పోస్ట్ ఆఫీస్ లో ఉన్న పలు పథకాలు ఆర్డి,ఎస్బి, ఎస్ ఎస్ వై, టి డి, ఎఫ్ డి ,ఆర్ పి ఎల్ ఐ ,పి ఎల్ ఐ గురించి వివరించారు.ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పలు ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు వ్యక్తిగత జీవిత బీమా తీసుకున్నట్లయితే కుటుంబానికి ఆసరాగా ఉంటుందని వివరించారు.ఇట్టి కార్యక్రమంలో ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ రేవతి,మెయిల్ ఓవర్సీస్ మల్లేశం శేఖర్ మరియు పోస్టల్ సిబ్బంది పలు గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, తాజా మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ సునంద గట్టయ్య,మార్కెట్ డైరెక్టర్లు ఎల్లాల ఆదిరెడ్డి జక్కుల అనిల్ , మచ్చ,రమేష్,మణిశంకర్ రెడ్డి ,పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు



విఆర్ పురం, చింతూరు, జూలై 25 జనం రిపోర్టర్ : విఆర్ పురం మండలంలోని అంటూ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్, వీఆర్పురం వరదల నోడల్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం వీఆర్పురం మండలంలోని కొంత దూరం ఆటోలో, కొంత దూరం పడవలో ప్రయాణించి సున్నం వారి గూడెం, కన్నయ్య గూడెం, చింత రేగులపల్లి, గుండుగూడెం, దృష్టి వారి గూడెం, అడవి వెంకన్న గూడెం, రామవరం, చిన్న మట్టపల్లి గ్రామాలలోని వరద బాధితుల సహాయక చర్యలపై సబ్ కలెక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్, నోడల్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వీఆర్పురం మండలంలోని వరద బాధితులకు సహాయక చర్యలు చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా ప్రతి గ్రామంలోని వరద బాధితులకు నిత్యవసర సరుకులు తదితర సరుకులు వరద బాధితులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితుల కోసం ఎక్కడికక్కడ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధిత గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరద బాధితుల సహాయార్థం నాటు పడవలు, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ శాఖకు సంబంధించిన సిబ్బందిని, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు ఏమైనా సమస్యలు ఉన్నాయెడల కంట్రోల్ రూమ్ కు ఎప్పటికప్పుడు సంప్రదించాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలోని ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది . అదేవిధంగా వరద బాధితులతో వరద సహాయక చర్యలపై సబ్ కలెక్టర్ మాట్లాడడం జరిగింది. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ మౌలానా పజిల్, ఎంపీడీవో ఆర్. ఫణీంద్ర, వెలుగు ఎపిఎం జి. కిషోర్ బాబు,, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వంతెన ను వెంటనే ప్రారంభించాలి
### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



రామడుగు మండలజూలై 25 జనం రిపోర్టర్ : కేంద్రంలో ని నూతన వంతెన ని ప్రారంభించాలని మండల బీజేపీ శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బారి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ....మండల కేంద్రంలో ఉన్నటువంటి పాత వంతెన కిందటి వర్షాలకే కూలిందని, దాని వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారని,గత ప్రభుత్వం ఏదైతే నిర్లక్ష్యం చేసిందో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల పట్ల నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే గా గెలువక ముందు నూతన వంతెన కోసం అనేక ధర్నాలు చేసిన మేడిపల్లి సత్యం ఇప్పుడు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే నూతన వంతెన ని ప్రారంభించకుంటే ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్,బండ తిరుపతి రెడ్డి,తిరుమలపూర్ మాజీ ఎంపిటీసి మోడీ రవీందర్,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్,మాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కారుపాకల అంజిబాబు, వేముండ్ల కుమార్,మండల కార్యదర్శిలు కడారి స్వామి,గుంట అశోక్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, మోర్చా అధ్యక్షుడు బొమ్మకంటి భాస్కర్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సింగసాని మల్లేశం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిలు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,కాదారి శ్రీనివాస్, ఉత్తేమ్ కనుకరాజు,రాగం కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడమే
# లక్ష్యంగా పటిష్ట చర్యలు ....

-పాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు,
సంబంధిత అధికారులతో సమీక్షించిన
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....





రామగుండం **జూలై 25 జనం రిపోర్టర్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై మంథని, ముత్తారం ,రామగిరి, కమాన్ పూర్ మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ నిర్వహించిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వచ్చే నెల రోజుల వ్యవధిలో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులందరూ ఆంగ్లం, తెలుగు అక్షరాల గుర్తింపు, చదువడం, రాయడం వంటి కనీస విద్యా ప్రమాణాలు పూర్తి స్థాయిలో సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు.పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు

రాజవొమ్మంగి మండలం జనసేన పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు



రాజవొమ్మంగి, **జూలై 25 జనం రిపోర్టర్ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ రాజవొమ్మంగి జనసేన పార్టీ మండలాధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు, లోకేష్ తదితరులు ద్వారా కొనసాగుతోంది ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు వలన 5 లక్షల ప్రమాద భీమా బెనిఫిట్స్ వర్తిస్తుందని తెలిపారు ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు ఈ కార్యక్రమం ఈ నెల 28 వరకు కొనసాగుతుందన్నారు పార్టీ కోసం పనిచేసే జన సైనికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు సభ్యత్వం నమోదు కొరకు కొరకు పాస్ ఫోటో,ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ లతో పాటు 500 రూపాయలు రుసుం చెల్లించి పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు పొందాలని ఆయన తెలియజేశారు

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

-కార్మిక చట్టాలను అమలు చేయాలి.
-మున్సిపల్ కార్మికులకు రూ 26 వేలు ఇవ్వాలి.
-జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్



హసన్ పర్తి మండలం**జూలై 25 జనం రిపోర్టర్ :** హసన్పర్తి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దుచేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించి అమలు చేయాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 26 వేల కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జూలై 25న హసన్పర్తి మండలం విలీన గ్రామాల మున్సిపల్ వార్డుల మండల మహాసభ హసన్పర్తి లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో రేణిగుంట్ల సురేష్, శ్రీలత, ఎస్ రాజు అధ్యక్షతన జరిగిన మహాసభకి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా రాగులు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మిక చట్టాల్ని రద్దుచేసి,బడా పెట్టుబడిదారులకు కార్మికుల్ని బానిసలుగా మారుస్తూ కార్పొరేట్ల కొమ్ముగాసి, కార్మిక శ్రమ దోపిడీకి పాల్పడిందని విమర్శించారు.మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి . ఉప్పలయ్య మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా,కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మడుతుందని, కనీసం

**ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టు 21 వేల వేతనాలు అమలు చేయాలని,**

కార్మికులు పాలకవర్గాలను అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం హసన్పర్తి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా రేణిగుంట్ల సురేష్,కార్యదర్శిగా నాగరాజ్, సంఘాల రాజు కోశాధికారిగా, సంఘాల సందీప్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పుల్ల అశోక్ గౌరవ అధ్యక్షులుగా, బరుపట్ల మహేష్ గౌరవ సలహాదారుగా,ఉపాధ్యక్షులుగా బిక్షపతి,లక్ష్మణ్, ప్రణయ్, సుజాత, సహాయ కార్యదర్శులుగా రోహిత్, సుధాకర్, శ్రీలత, సునీల్ ఎన్నిక కావడం జరిగింది. మరో 13 మంది కమిటీ సభ్యులుగా, మొత్తం 27 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# రెడ్డి సంఘం హసన్ పర్తి మండల ఉపాధ్యక్షుడుగా రామ్ రెడ్డి



హసన్ పర్తి మండలం **జూలై 25 జనం రిపోర్టర్ :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామానికి చెందిన అయ్యాల రామ్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు రెడ్డి సంక్షేమ సంఘం హసన్ పర్తి మండల అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి హసన్ పర్తి మండల కేంద్రంలో రామ్ రెడ్డికి నియామక పత్రాన్ని గురువారం అందజేశారు.భవిష్యత్ లో రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పలువురు రెడ్డి సంఘం సీనియర్ నాయకులు రామ్ రెడ్డి కి చూచించారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి, మండల అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి లకు రామ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నశంకర్ పల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు..!!

గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బేగరి జగదీష్...!!



వికారాబాద్ **జూలై 25 జనం రిపోర్టర్ :** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్ వెంకట్ రెడ్డి చిన్న శంకర్పల్లి గ్రామంలో పోచమ్మ బోనాలపండుగ ను చిన్న శంకర్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు.బేగరీ జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆషాడం మాసం శుభ సందర్భంగా గ్రామమంతా పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడి చేయించుకున్నారు గత పది రోజుల నుండి భారీ వర్షం పడటం వల్ల గ్రామాలలో ప్రజలంతా ఆగమేఘాల మీద పడుతూ ఉంటూ అందుకు పోచమ్మ తల్లి దీవెనలు ఉండాలంటూ జగదీష్ తెలిపారు ప్రజలంతా బోనాల పండుగ శుభ సందర్భంగా బోనాల పండుగను జరిపారు గ్రామంలోని ప్రజలంతా తోటి బంధువులను ఆత్మీయులను అందర్నీ గ్రామంలోకి రప్పించుకొని మేకపొట్టేళ్లు కోడిపుంజులు అమ్మవారికి ముక్కు చేయించుకున్నారు వర్షం పడటం వల్ల గ్రామస్తులకు అంతరాయం కలవడం వల్ల పూర్తిగా బోనాలు వెళ్లలేక పోయాయి వచ్చే సంవత్సరం పూర్తిగా గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని బోనాల పండుగ నిర్వహిస్తామని బేగరీ జగదీష్ తెలిపారు. బోనాల పండుగ కార్యక్రమం లో. కిష్టయ్య. రాజు. శ్రీధర్. శ్రీకాంత్. మోహన్. కృష్ణ వెంకటస్వామి.



# స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పై మండల అధికారులతో సమావేశం ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు



రాజవొమ్మంగి, **జూలై 25 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద గురువారం ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ క్లీన్ అండ్ గ్రీన్ నిమిత్తం కమీషనర్,జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో ఇచ్చిన ఆదేశాలు మేరకు మండలంలో అన్ని పంచాయితీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రతి గ్రామంలో విధిగా శానిటేషన్ చేయాలని తెలుపుతూ ఈ నెల 25వ తేదీ నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# తల్లి జ్ఞాపకార్థం గ్రంథాలయానికి కూర్చీలు, ప్యాడ్లు బహుకరణ



చొప్పదండి, **జూలై 25 జనం రిపోర్టర్ :** కష్టపడి కాకుండ ఇష్టపడి చదవుకొని పాఠకులు,విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సీపెల్లి గంగయ్య కోరారు.చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన సీపెల్లి గంగయ్య,సీపెల్లి శ్రీనివాస్ లు వారి తల్లి కీ.శే. సీపెల్లి లచ్చుమ్మ స్మారకార్థం చొప్పదండి గ్రంథాలయానికి గురువారం రోజున 10 స్టడీ చైర్స్,10 స్టడీ పాడ్స్ అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చొప్పదండి లైబ్రేరియన్ నిర్వాహకులు బాగోదు కిషన్,ములుమూరి రమేష్,అంజలి,మరియు సీపెల్లి నరేష్ వెల్మదాసరి అజయ్. కళ్లెపెల్లి గంగరాజు, తమ్మడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో ప్రభుత్వ ఉద్యోగి ఘరానా మోసం

బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు ఇన్ స్పెక్టర్ సురేష్




హసన్ పర్తి మండలం**జూలై 25 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి పది మందికి పాఠాలు బోధించి విద్యార్థులను సన్మార్గంలో పెట్టీ పలువురికి ఆదర్శంగా ఉండాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మోసాలకు పాల్పడుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ చిట్టీల వ్యాపారం కొనసాగిస్తూ మోసాలకు పాల్పడుతున్న ప్రభుత్వ ఉద్యోగిపై బాదితుల ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నందు చేసినట్లు ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే హనుమకొండ రాంనగర్ కు చెందిన కామ మాధవి 2011 నుంచి 2021 వరకు హసన్ పర్తి మండలం మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేసింది. ఆమె పని చేస్తున్న కాలంలోనే ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మ కృష్ణను లక్ష్మీ సాయి చిట్స్ అనే పేరుతో చిట్టి వేయించుకొని మోసానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు.అంతే కాకుండా ఆమె వద్ద చిట్టి వేస్తే ఒక నెల (చివరి నెల) డబ్బులు కట్టనవసరం లేదని మంచి లాభంతో చిట్టి డబ్బులు ఇస్తానని నమ్మబలికి నెలకు రూ.12,500 చొప్పున మొత్తం 22 నెలల పాటు రూ.2.75 లక్షలు అన్ లైన్ పెమెంట్ ద్వారా మాధవి, ఆమె అసిస్టెంట్ వెంకట్ కు చెల్లించినట్లు బాధితుడు తెలిపాడు. చిట్టి కమిట్ మెంట్ ప్రకారం జూన్ 2023 నాటికి రూ.3.95 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు తిరిగి చెల్లించ కుండా మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాధవితో పాటు ఆమె అసిస్టెంట్ వెంకట్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు చిట్టి పేరుతో మోసానికి పాల్పడిన నిందితురాలు ప్రస్తుతం దామెర ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న కామ మాధవి, ఆమె అసిస్టెంట్ వెంకట్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు.

# కరుణాకర్ రెడ్డి మండల పంచాయతీ అధికారి కి ఘనంగా సన్మానం

కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు



హసన్ పర్తి మండలం **జూలై 25 జనం రిపోర్టర్ :** కట్ల కరుణాకర్ రెడ్డి హసన్ పర్తి మండల పంచాయతీ అధికారిగా పనిచేసి డిప్యూటేషన్ పై ధర్మసాగర్ మండలానికి వెళ్లి తిరిగి హసన్ పర్తి కి వచ్చి భాద్యతలు తీసుకున్నందున ఈరోజు కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు హసన్ పర్తి మండల కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈకార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, జిల్లా అధ్యక్షులు తగరం శివ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, బండి రమేష్, కుక్కముడి నరేష్, మండల నాయకులు కుకట్ల కుమారస్వామి, ప్రభాకర్, రవీందర్, అశోక్, తదితరులు పాలుగొన్నారు.

# నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి..!!



వికారాబాద్ **జూలై 25 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి నా జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి , ఐపీఎస్ ఈ రోజు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చిన ప్రతి ఒకరితో మాట్లాడి వాళ్ళ సమస్యలు తీర్చే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ఉన్న సమస్యలతో వాళ్లు వచ్చి ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యలు తీర్చే విధంగా ప్రయత్నం చేయాలని మరి సమస్యలు వెంటనే తీర్చాలని సిఐ ఆంజనేయులుకు సూచనలు ఇచ్చారు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఎస్సై కి సలహాలు సూచనలు ఇచ్చారు ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ తో పాటుగా వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి , మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు నవాబ్ పేట్ ఎస్సై భరత్ భూషణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ కి కార్యకర్తలే పట్టు గొమ్ములు......




మంగపేట **జూలై 25 జనం రిపోర్టర్ :** మంగపేట మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమం మండల అధ్యక్షుని అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా పల్లా బచ్చయ్య గారు రైతు బందు మాజీ జిల్లా అధ్యక్షులు. భర్తపురం నరేష్ మంగపేట మండలం ఇంచార్జి లిడాక్టర్ జాడి రామరాజు నేతకిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి లిలిలిలోడె శ్రీనివాస్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ మంగపేట మండల సమస్యల మీద చర్చించడం జరిగింది.రాబోవు స్థానిక ఎలక్షన్స్ గురించి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేయాలి అని సూచించారు ఇట్టి సమావేశంలో మండల ఉపాధ్యక్షులు

**చీకట్ల యాకస్వామి గారు,**

దిద్ది రమేష్,మండల ప్రధాన కార్యదర్శులు చల్లా రాంకీ ఇందారపు ప్రతాప్,కార్యదర్శులు రాముగాని నరేందర్, బొల్లికొండ సాంబయ్య,మాజీ మండల అధ్యక్షులుయర్రం గాని వీరన్ కుమార్, సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, జానకిరావ్ రావుల, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు సుధాకర్ పోదె%శీ%,యువమోర్చా మండల అధ్యక్షులు గుండు రాజేష్ జిల్లా యువమోర్చ కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ చారి,జిల్లా యువమోర్చ ప్రచార కార్యదర్శి ఈర్ల మధు, షోషల్ మీడియా ఇంచార్జి నవీన్, మచ్చ నవీన్, చిన్నపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

# శివరాం నగర్ లో, ఆషాడం బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న వికారాబాద్..!!

నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు..!!



వికారాబాద్ **జూలై 25 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివరాం నగర్ కాలనీలో పోచమ్మ బోనాల పండుగ శుభ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు హాజరై పూజలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుస్స శ్రీకాంత్, మాలె లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు చరణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ



కుత్బుల్లాపూర్ **జూలై 25 జనం రిపోర్టర్ :**ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గంలోని, కూకట్ పల్లి, బాలాజీ నగర్, మూసాపేట్ పలు డివిజన్లో అమ్మ వార్ల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, నరేష్ సంతోష్, అవినాష్, శ్రీకాంత్, బాబు టింకు, పవన్, వినయ్ కుమార్ యూత్ మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ఒక్కటైన బోనాల పండుగను రాష్ట్రంలో వర్షాలు కురిసి, తెలంగాణ అంత పాడి పంటలతో కళకళలాడాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది, అమ్మవార్ల ఆశీర్వాదం కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# గత నాలుగు రోజులుగా ముంపు లోనే

- వడ్డిగూడెం గ్రామాన్ని జనసేన పార్టీ నాయకులు



వి.ఆర్.పురం, **జూలై 25 జనం రిపోర్టర్ :** జనసేన మండల నాయకులు నాటు పడవ పై వెళ్లి వడ్డిగూడెం వరద బాదితులను పరామర్శించరు ముంపుకు గురైన ఇండ్లను పరిశీలించరు. ఈ సంద్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం,వరద బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,అవసరమైన నిత్యావసర సరుకులు త్రాగునీరు అందిస్తుందని అలాగే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని,ఏ సమస్య వచ్చినా ప్రజలు అధైర్యపడవద్దు అని మన ఎమ్మెల్యే అండగా ఉన్నారని,జనసేన పార్టీ తరపున ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. వరద బాధితులు నిత్యవసర సరుకులు అందాయని కూటమి ప్రభుత్వం మీద మాకు నమ్మకం ఉందని త్వరగా పోలవరం నిర్వాసితుల సమస్యలు తీర్చాలని కోరరు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కృషితో మన సమస్యలు త్వరలోనే తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరు శేష యూత్ నాయకులు ముంజపు సాయిరాం, గూటాల సమ్మరాజు,శ్రీరామ్,పవన్,రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ముంబైలో కుండపోత వర్షం.. చెరువుల్ని తలపిస్తున్న రోడ్లు



ఆర్థిక రాజధాని ముంబైను భారీ వర్షం ముంచెత్తింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలకు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. రహదారులన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే రహదారులపై మోకాళ్ల లోతునీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సులు ప్రమాదకరంగా ప్రయాణించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రయాణికుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని నెటిజన్లు మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే గత 24 గంటల్లో 135 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక నగర శివార్లలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవవచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది. దేశ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికే పలువురు మృత్యువాతపడ్డారు. ఇదిలా ఉంటే మరిన్ని రోజులు భారీగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది.

## రాజకీయ ప్రతీకారాలకు పోవద్దు..
## ఎన్డీయే శాసనసభాపక్ష భేటీలో చంద్రబాబు సూచనలు



అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో పాటు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలంతా పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రస్తావించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. తొలి రోజునే సభలో వైసీపీ చేసిన ఆందోళనను పలువురు సభ్యులు ప్రస్తావించారు. జగన్ సహా వైసీపీ సభ్యులు ఫ్రస్ట్రేషనులో ఉన్నారని ఇంకొందరు సభ్యులు భేటీలో పేర్కొన్నారు. పోలీసులపై ఈ స్థాయిలో విరుచుకుపడి తనలోని అసహనాన్ని జగన్ బయటపెట్టుకున్నారన్న పలువురు జనసేన ఎమ్మెల్యేలు ప్రస్తావించినట్లు తెలిసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించొద్దంటూ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. ఇసుక జోలికి ఎవ్వరూ వెళ్లొద్దని ఆయన సూచించగా.. ఇసుక ధరల విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని పలువురు ఎమ్మెల్యేలు చంద్రబాబుకు తెలిపారు. మూడు పార్టీల మధ్య కో-ఆర్డినేషన్ అంశాన్ని ప్రస్తావించిన నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. చంద్రబాబు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని తాను.. తన పార్టీ ఎమ్మెల్యేలం సపోర్ట్ చేస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తన మన అనే విషయాన్ని కూడా చూడను. నన్నే జైలుకు పంపారు.. కక్ష సాధింపు చేయాలనుకుంటే నేనూ చేయగలను. కానీ కక్ష సాధింపు వ్యవహారాన్ని నేను పట్టించుకోవడం లేదు.. ఎమ్మెల్యేలూ కక్ష పూరితంగా వ్యవహరించొద్దు. రాజకీయ ప్రతీకారాలకు పోవద్దు. శాంతి భద్రతల విషయంలో నిష్కర్షగా ఉంటా. ఇసుక జోలికి ఎవ్వరూ వెళ్లొద్దు. ఇసుక విధానాన్ని మరింత పారదర్శకంగా అమలు చేస్తాం. ఇసుక విధానంపై మరిన్ని సూచనలు ఏమైనా ఉంటే చెప్పండి. ప్రభుత్వం వచ్చి నెల రోజుల కాలేదు.. అప్పుడే జగన్ విమర్శలు మొదలు పెట్టేశారు. జగన్ సహజ ధోరణి వీడలేదు. గవర్నర్ ప్రసంగాన్ని తొలి రోజునే అడ్డుకోవడం కరెక్టేనా.? తప్పులు చేయడం.. పక్క వారిపై నెట్టేయడం జగనుకు అలవాటు. వివేకా మర్డర్ విషయంలో వేరే వాళ్లకు మీదకు నెట్టే ప్రయత్నం చేశారు. వినుకొండలోనూ ఇదే జరుగుతోంది. గతంలో ప్రభుత్వ వ్యవస్థలు పని చేయడం మానేశాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనం. అర్థరాత్రి ప్రమాదం జరిగితే మర్నాడు వరకు జిల్లా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సరిగా స్పందించలేదు. డబ్బుల్లేవని పనులు చేయలేం అని చెప్పలేం. నిధులతో ఇబ్బందులున్నా పనులు చేయాలి. ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడదాం." అని ఆయన పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో పరకాల సబ్ రిజిస్ట్రార్



హన్మకొండ **జూలై 25 జనం రిపోర్టర్ :** గురువారం ఏసీబీ వలలో హన్మకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ కందాల సునీత రూ.80,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. బొట్ల నరేష్, ఫిర్యాదు మేరకు ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్. లాడే శ్రీనివాస్ నం. సీతారాంపూర్, పరకాల ప్రస్తుతం హనుమకొండ జిల్లా గోపాల్‌పూర్‌లో నివసిస్తున్నారు, ఫిర్యాదుదారు మరియు అతని సోదరుడికి సంబంధించిన గిఫ్ట్ డీడ్‌లు మరియు సేల్ డీడ్‌ల రిజిస్ట్రేషన్ పనిని ప్రాసెస్ చేయడం కోసం. లంచం మొత్తం రూ. 80,000/- నరేష్ అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. నరేష్ యొక్క రెండు చేతుల వేళ్ల రసాయన పరీక్షలో సానుకూల ఫలితాన్ని ఇచ్చాయి.కాబట్టి, కందాల సునీత, సబ్ రిజిస్ట్రార్, పరకాల, వరంగల్ జిల్లా బొట్ల నరేష్, ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్‌ను అరెస్టు చేసి అదనపు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. %బ్రాజు ఉాజదీ% కేసులకు సెషన్స్ జడ్జి, వరంగల్. కేసు విచారణలో ఉందికాల్ ఫోన్ నంబర్-1064 (టోల్ ఫ్రీ నంబర్): ఏదైనా పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టం ప్రకారం చర్య తీసుకోవడానికి యొక్క టోల్ ఫ్రీ నంబర్, అంటే 1064ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.


## అన్ని సంఘాలకు అంతర్గత ఆడిట్.
## ఎం.ఎం.ఎస్. ప్రెసిడెంట్ ధనలక్ష్మి.



ఆమదాలవలస. **జూలై 25 జనం రిపోర్టర్ :** మహిళా స్వయం శక్తి సంఘాలు ఏ అవసరం కోసం లోన్లు వాడుతున్నారు? వాడుకున్న అప్పులతో ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నారు.? పుస్తక నిర్వహణ సక్రమంగా ఉంటుందా? లేదా? తీర్మానాలు సరిగా రాసుకున్నది ,లేనిది తెలుసుకొనేందుకు అన్ని సంఘాలకు అంతర్గత ఆడిట్ తప్పనిసరిగా చేయించాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక బొబ్బిలిపేట గ్రామ సంఘంలో అధ్యక్షురాలు పైడి వనజాక్షి ఆధ్వర్యంలో సంఘాల రికార్డులను పరిశీలించి సభ్యులతో మాట్లాడారు. స్త్రీనిది, సి.ఐ.ఎఫ్. మరియు ఉన్నతి పథకం ద్వారా తీసుకున్న రుణాలతో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అప్పులను తిరిగి చెల్లించేటప్పుడు ప్రతి సంఘం కూడా తప్పనిసరిగా నెలవారి రసీదులు పొందాలని తెలిపారు. స్త్రీనిధిలో ఎవరు కట్టిన డబ్బులు వారికి అడ్జస్ట్మెంట్ చేయించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక సంఘం కట్టిన డబ్బులను ఇంకో సంఘానికి తప్పుగా అడ్జస్ట్ చేస్తే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అప్పు కట్టిన ప్రతి సంఘం కూడా గ్రామ సంఘం రికార్డులలో మీ అప్పు నిల్వలను నెలవారి సమావేశాలకు హాజరై తెలుసుకోవాలన్నారు. వ్యక్తిగతంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సంఘ సభ్యులకు ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ క్రింద బ్యాంకులు రుణాలను అందిస్తారని వీటిని సంఘ సభ్యులు అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, వి.వో.ఏ. గోందు శ్యామల, గ్రామ సంఘం ప్రతినిధులు తో పాటు స్వయం శక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మీడియాపై పెత్తనం కోసం మోడీ ప్రభుత్వం చర్యలు- పార్లమెంటులో ప్రస్తావించండి : ప్రతిపక్ష నేత రాహుల్కు ఎడిటర్స్ గిల్డ్ లేఖ

# స్వేచ్ఛకు ముప్పు



న్యూఢిల్లీ : గత కొన్ని సంవత్సరాలుగా మీడియాని తన చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపడుతోందని ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాలని ప్రతిపక్షాలను కోరింది. ఈ మేరకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఎడిటర్స్ గిల్డ్ ఓ లేఖ రాసింది. ప్రాథమిక స్వేచ్ఛకు ముప్పు పెరుగుతోందని అందులో తెలియజేసింది. మీడియా స్వేచ్ఛకు సంబంధించి అమలులో ఉన్న నాలుగు చట్టాలు, వాటి పరిమితులను ఆ లేఖలో వివరించింది. 'గత సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఇందులోని అనేక నిబంధనలు పాత్రికేయులు తమ విధులు నిర్వర్తించేందుకు అవరోధం కలిగిస్తాయి. గత సంవత్సరమే తీసుకొచ్చిన బ్రాడ్కాస్టింగ్ సర్వీసెస్ రెగ్యులేషన్ బిల్లు కూడా పత్రికా స్వేచ్ఛకు సవాళ్లు విసురుతోంది. మీడియాను కట్టడి చేసేందుకు, తన అదుపాజ్ఞల్లో ఉంచుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు శాసనపరమైన చర్యలు చేపట్టింది. వీటిలో కొన్నింటికి పార్లమెంట్ ఆమోదం కూడా లభించింది. చట్టాల రూపకల్పన, ఆమోదంలో సంబంధిత వ్యక్తులు, సంస్థలతో చర్చించలేదు. పార్లమెంటులో వాటిపై పరిశీలన జరగలేదు. నిబంధనలన్నీ అస్పష్టంగా ఉన్నాయి. వాటి పరిధిని బాగా విస్తరించారు. చట్టబద్ధమైన పాత్రికేయ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఈ నిబంధనలను దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. నిబంధనలు ప్రభుత్వానికి, ప్రభుత్వ సంస్థలకు విశేషాధికారాలు కట్టబెట్టాయి. అవి తీసుకునే చర్యలు జర్నలిజం, పత్రికా స్వేచ్ఛపై ప్రభావం చూపవచ్చు' అని ఆ లేఖలో ఎడిటర్స్ గిల్డ్ వివరించింది. పత్రికల స్వతంత్రత, భావ ప్రకటనా స్వేచ్ఛ రక్షణకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని ఎడిటర్స్ గిల్డ్ అభిప్రాయపడింది. ముఖ్యంగా 2021వ సంవత్సరపు ఐటీ నిబంధనలకు చేసిన సవరణలపై పత్రికా సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు, పాత్రికేయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సవరణలను ఎడిటర్స్ గిల్డ్, న్యూస్ బ్రాడ్కాస్ట్ అండ్ డిజిటల్ అసోసియేషన్, హాస్య నటుడు కునాల్ కమ్ర ఇప్పటికే న్యాయస్థానంలో సవాలు చేశారు. ఈ సవరణలు భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేస్తున్నాయని వారు ఆరోపించారు.

# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయ్యి నద్దునూరి అశోక్ స్టాలిన్

### విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపు




హసన్ పర్తి మండలం **జూలై 25 జనం రిపోర్టర్ :** భీమారం జంక్షన్ లో భారీ రాస్తారోకో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి అరకొర కేటాయింపులు కేటాయించి మొండి చెయ్యి చూపించాయని, విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెపేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపని, కేంద్ర బడ్జెట్ మొత్తం రూ.48,20,512 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.1,25,638 లక్షల కోట్లు మాత్రమేనని, గత సంవత్సరం 2.67 % కాగా అది ఈ బడ్జెట్లో 2.6%కి తగ్గిందని, రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.2,91,159 కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.21,292 కోట్లు, 7.3% మాత్రమేనని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ విమర్శించారు. గురువారం నాడు హనుమకొండ భీమారం జంక్షన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో రహదారిపై గంట పైగా భారీ రాస్తారోకో చేసి అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నద్దునూరి అశోక్ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో కనీసం10 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో కనీసం 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా బడ్జెట్లో విద్యారంగం వాటా ఏ ఏటికాయేడు



కుంచించుకుపోతూ కేంద్ర బడ్జెట్ లో 2.6%కు, రాష్ట్ర బడ్జెట్ లో 7.3%కు తగ్గడం కేంద్రానికి, రాష్ట్రానికి విద్యారంగం పట్ల ఉన్న వివక్షకు అద్దం పడుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రధానంగా పాఠశాల విద్యకు రూ.71,508.93 కోట్లు కేటాయించగా, ఉన్నత విద్యారంగానికి రూ.53,196.28 కోట్లు కేటాయించారని, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి రూ.21,292 మాత్రమే కేటాయించారని అన్నారు. ఈ నిధులు విద్యా వ్యవస్థకు ఎ మాత్రం సమంజసం కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యావ్యవస్థపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లు కేవలం అంకెల గారడీగా ఉందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో యూజీసీకి భారీగా నిధులను తగ్గించిందని, నూతన విద్యా విధానంతో దేశంలో నూతన ఒరవడిని సృష్టిస్తామని చెప్పిన నరేంద్ర మోదీ ఈ కేటాయింపులు ఏమాత్రం నూతన విద్యా విధానం సాధించే దిశగా లేదని, కొత్తగా విద్యాసంస్థల కేటాయింపులు లేవని, యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కేటాయింపులు ఇవ్వలేదని, విద్యార్థుల ఫెలోషిప్, స్కాలర్షిప్ ల పెంపు లేదని, విద్యారంగం స్టేషనరీ, ఇతర కొన్నిటి వాటిపై ఉన్న జీఎస్టీ ఎత్తి వేయలేదని అన్నారు. మోదీ ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుందని, ఈ బడ్జెట్ నిధులతో భారత దేశం ఇతర దేశాలతో ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు, కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు ప్రకటన లేదని ఏపీ కి విభజన హామీ చట్టాల అమలు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన కేంద్రం తెలంగాణ పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. మోడీ తన ప్రధాని పదవి కాపాడుకోవడం కోసం చంద్రబాబు, నితీష్ కుమార్ లకి నిధులు కేటాయించారని, తెలంగాణ నుండి 8 మంది బిజెపి ఎంపీ లల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు, 6 మంది ఎంపీలు ఉండి ఏం లాభమని, కేంద్రం తెలంగాణకి అన్యాయం చేయడమంటే రాష్ట్ర బీజేపీ ఎంపీల చేతగాని తనమని వెంటనే వారు ఎంపీ, కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలని, అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు 7.3% కేటాయించిందని, ఇదివరకే రాష్ట్రంలో 8 వేయిలకు పైగా పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజ్ రియాంబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, ఈ విద్యారంగ నిధులతో ప్రభుత్వ విద్య సక్రమంగా కొనసాగడం కష్టమేనని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లల్లో నిధులు కేటాయింపు భవిష్యత్ విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ శక్తుల చేతిలో విద్యారంగాన్ని పెట్టే కుట్రలో భాగంగా ఉందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి సరైన నిధులు కేటాయించకపోవడమంటే ప్రభుత్వ విద్యావ్యవస్థపై పాలకులు సవతి తల్లి ప్రేమను చూపడమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలోని పాఠశాల, ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విస్మరించాయని, రాష్ట్రంలో బిజెపి ఎంపీ, కేంద్ర మంత్రులను, రాష్టంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవిశ్రాంత పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మోరపాక రాజు, మాలోత్ రాజు నాయక్, దేవరాజుల శివశంకర్ లు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకే ఇవ్వాలి

న్యూఢిల్లీ పార్లమెంట్ వేదికగా తమ గొంతు వినిపించేందుకు అవకాశం ఇస్తామన్న భరోసా ప్రభుత్వం కల్పించాలని ప్రతిపక్షాలు కోరాయి. లోక్సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రతిపక్షాలు నీట్ పేపర్ లీక్, నిరుద్యోగం, ధరల పెరుగుదల, అగ్నివీర్ పథకం రద్దు, లోక్సభలో డిప్యూటీ స్పీకర్ పదవి, కన్వయర్ యాత్ర వివాదం వంటి పలు అంశాలను లేవనెత్తాయి. దీనికి ముందు పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు సహకరించాలని ప్రభుత్వం అన్ని పక్షాలను కోరింది. ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం కావాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరిన తర్వాత, సమస్యలను లేవనెత్తడానికి ప్రతిపక్షాలను అనుమతించాలని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోరు అన్నారు. లోక్సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని, ఈ పదవిని ఖాళీగా ఉంచడం సమంజసం కాదని సూచించారు. బీహార్కు ప్రత్యేక హెూదాపై ఆర్జేడీ, జేడీయూ, ఎల్జేపీ, ఏపీ కోసం వైసీపీ, అలాగే ఒడిశా కోసం బీజేడీ డిమాండ్ చేశాయి. మరోవైపు ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలని ఎన్డీఏ భాగస్వామ్యపక్షం టీడీపీ డిమాండ్ చేయకపోవడాన్ని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తప్పుపట్టారు. ఈ విషయంపై టీడీపీ ఎందుకు మౌనం వహించిందని ప్రశ్నించారు. ఎన్నికల అనంతరం ఏపీలో చెలరేగుతున్న హింస, ప్రతిపక్షంపై దాడులను వైసీపీ ప్రస్తావించింది. ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరు కాగా, కాంగ్రెస్ నేతలు జైరాం రమేష్, గౌరవ్ గొగోరు, కె సురేష్ హాజరయ్యారు. టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గండి హరీష్, జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి, వైసీపీ ఎంపీలు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్ సురేష్ రెడ్డి, డీఎంకే ఎంపీలు టి.ఆర్. బాలు, తిరుచ్చి శివ, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్,



ఎల్జేపీ నేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, అనుప్రియ పటేల్, ఎస్పీ ఎంపీ రాం గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజరు సింగ్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసి, ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్, ఆర్జేడీ ఎంపీ అభరు కుష్వాహ, జేడీయూ ఎంపీ సంజరు ఝా సహా పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ సమావేశాలు

నేటి నుంచి ప్రారంభమయ్యే సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ఆర్థిక సర్వేను, మంగళవారం కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. కాగా నీట్ పేపర్ లీక్ కేసు నుంచి రైల్వే భద్రత వరకు సమస్యలపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఐక్య ప్రతిపక్షం సిద్ధమైంది. ఆగస్టు 12 వరకు 19 రోజులు ఈ సమావేశాలు జరుగనున్నాయి.

సజావుగా నడపడం సమిష్టి బాధ్యత : కిరణ్ రిజిజు


సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. పార్లమెంటును సజావుగా నడపడం ప్రభుత్వం, ప్రతిపక్షాల సమిష్టి బాధ్యతని ఆయన అన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా వివిధ శాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడి.. చిన్నారులు సహా 16 మంది మృతి



గాజాపై ఇజ్రాయెల్ భీకరమైన యుద్ధాన్ని కొనసాగిస్తోంది. గత తొమ్మిది నెలలుగా హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడి చేస్తూనే ఉంది. ఇప్పటికే వందలాది మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. గత అక్టోబర్ 7న హమాస్ హఠాత్తుగా.. ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ప్రతీకారంగా ఆరోజు నుంచి ఇజ్రాయెల్.. హమాస్ లక్ష్యంగా బాంబుల వర్షం కురిపిస్తూనే ఉంది. తాజాగా చిన్నారుల సహా 16 మంది చనిపోయారని గాజా వైద్యులు సోమవారం తెలిపారు. ఖాన్ యూనిస్ సమీపంలో ఇజ్రాయెల్ ట్యాంక్ షెల్లింగ్, వైమానిక దాడుల్లో కనీసం 16 మంది పాలస్తీనియన్లు మరణించారని డాక్టర్లు పేర్కొన్నారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నారని, దాడిలో డజన్ల కొద్దీ మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇజ్రాయెల్ కొన్ని పరిసరాలను ఖాళీ చేయమని ఆదేశాలు జారీ చేసిన తర్వాత.. ఆ ప్రాంతాలపై తిరిగి దాడులు కొనసాగిస్తోంది. తమను ఎవరు ఖాళీ చేయమని చెప్పలేదని ఖాన్ యూనిస్ వాసులు వాపోయారు. తమకు ఎలాంటి ఆదేశాలు రాకుండానే ఖాన్ యూనిస్‌పై దాడులు జరిగాయని ప్రజలు పేర్కొన్నారు. తాము ఇక అలసిపోయామని జనాలు వాపోయారు. ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించగానే పిల్లలతో కలిసి గాడిద బండ్లపై, మరికొందరు కాలినడకన వస్తువులు తీసుకుని పారిపోయారు. ఇక ఈ బాధలు భరించలేమని మహిళలు కన్నీళ్లు పెట్టుకున్నారు.

## జల్‌శక్తి మంత్రితో ముఖ్యమంత్రి భేటీ.. జల్‌జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని వినతి



జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా.. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద మూసీలో మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు.. గోదావరి నది జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపే పనులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి కోరారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు ఉండవని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. 2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభమైనా ఈ పథకం కింద ఇప్పటి వరకు తెలంగాణకు నిధులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. నల్లా లేని 7.85 లక్షల ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.16,100 కోట్ల వ్యయమవుతుందని తెలిపారు. ఈ ఏడాది నుంచి జల్‌జీవన్ మిషన్ నిధులు తెలంగాణకు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ.. 9 శాఖలపై చర్చ



317 జీవోపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ భేటీలో కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో 9 ప్రభుత్వ శాఖలపై చర్చించారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీ సమావేశంలో పలు అంశాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడం జరిగింది. పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్, ప్రమోషన్ అంశాలను పరిగణలోకి తీసుకొని 317 జీవోను పరిష్కరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

## ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు




ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మాజీ సీఎం వైఎస్ జగన్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన ఆయన.. జగన్‌కు ఇంకా తత్వం బోధ పడలేదని ఎద్దేవా చేశారు.. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెబుతూ కుట్రలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలను రెచ్చకొట్టడం.. ఇదంతా అతని అహంకార ధోరణికి నిదర్శనం అన్నారు.. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతానని భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా.. వైఎస్ జగన్ ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమో..? అని సెటైర్లు వేశారు.. రాష్ట్రాభివృద్ధి కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నేను, నా పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. మరోవైపు.. ఎన్డీఏ కూటమి శాసనసభ పక్ష సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ నిధులు తెచ్చుకుందాం అన్నారు.. ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాలా సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఆయన.. రాష్ట్రానికి ఉన్న నిధుల కొరతను అధిగమించేందుకు కలసి కట్టుగా ప్రయత్నిద్దాం అని సూచించారు.. ఇక, వైఎస్ జగన్ ఇదే ధోరణి కొనసాగిస్తే అతనికి భంగపాటు తప్పదు అని హెచ్చరించారు.. ఢిల్లీలో జగన్ ఎన్ని విన్యాసాలు చేసినా అతణ్ని పట్టించుకునేవారు లేరంటూ ఎద్దేవా చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్. కాగా, అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో పాటు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలంతా పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రస్తావించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. తొలి రోజునే సభలో వైసీపీ చేసిన ఆందోళనను పలువురు సభ్యులు ప్రస్తావించారు. జగన్ సహా వైసీపీ సభ్యులు ఫ్రస్ట్రేషనులో ఉన్నారని ఇంకొందరు సభ్యులు భేటీలో పేర్కొన్నారు. పోలీసులపై ఈ స్థాయిలో విరుచుకుపడి తనలోని అసహనాన్ని జగన్ బయటపెట్టుకున్నారన్న పలువురు జనసేన ఎమ్మెల్యేలు ప్రస్తావించినట్లు తెలిసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించొద్దంటూ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించిన విషయం విదితమే.

# సమగ్రాభివృద్ధికి జీడీపీ కొలమానం కాదు




ఒక దేశ జీడీపీ పెరిగినంత మాత్రాన అక్కడి పేదరికం, నిరుద్యోగం తొలగిపోయి ఆ దేశం సమగ్రాభివృద్ధి చెందినట్టు భావించకూడదు. పెరిగిన అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలకు, సామాన్యులకు అందినప్పుడే వారి ఆదాయాలు పెరిగి, తద్వారా కొనుగోలు శక్తి పెరిగి, జీవన ప్రమాణాలు పెరుగుతాయి. భారతదేశంలో కానీ, ఇతర అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, జపాన్, జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, కెనడా దేశాలలో గానీ, ఆదాయ సంపదలు కొద్ది శాతం పెట్టుబడిదారులు, వ్యాపారస్థుల చేతిలో కేంద్రీకృతమైపోయాయి. అందువల్ల ఆ దేశాలలో మౌలిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అనారోగ్యం, ఆర్థిక అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు. మన భారతదేశంలో వివిధ సంస్థల అధ్యయనం ప్రకారం 5 శాతం జనాభా చేతిలో సుమారు 65శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. మిగతా 95 శాతం మంది చేతిలో సుమారు 35 శాతం సంపద మాత్రమే ఉన్నది. అందువల్ల మన దేశంలో 90 శాతం ప్రజలు ప్రతి నిత్యం కనీస మౌలిక సదుపాయలైన గృహవసతి, విద్య, వైద్యం, పోషకాహారం, మెరుగైన జీవన ప్రమాణాల కోసం ఇబ్బంది పడుతూ జీవనం సాగిస్తున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లలో మన దేశం వ్యవసాయ, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక సేవా రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ, మన జీడీపీ గతంలో ఎన్నోసార్లు 6 నుంచి 8 శాతం చేరుకున్నప్పటికీ దేశంలో నిరుద్యోగ సమస్య ప్రతి ఏటా పెరుగుతున్నది. మన దేశంలోని జనాభాలో 35 సంవత్సరాల లోపు యువకులు దాదాపు 50 శాతం ఉన్నప్పటికీ వారికి స్థానికంగా ఉద్యోగాలు లభించక ప్రతి ఏటా కొన్ని లక్షలమంది యువకులు ఉద్యోగాలు వెతుక్కుంటూ అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, జపాన్, జర్మన్, గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారు. మన దేశంలో పుష్కలమైన సహజ వనరులు, సారవంతమైన వ్యవసాయ భూములు, జీవనదులు, అటవీ సంపద, ఖనిజ సంపద, సమర్థవంతమైన మానవ వనరులు, శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, సాంకేతిక నిపుణులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ దేశ ప్రజలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారు. జీఎస్టీ, ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు సుమారు 80లక్షల కోట్ల దాకా ప్రతి ఏటా రాబడి వస్తున్నది. అయినప్పటికీ చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించలేకపోతున్నాం. ప్రభుత్వాలు రెవెన్యూ రాబడికి అదనంగా కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక సంస్థలు, బ్యాంకుల ద్వారా అప్పుల రూపంలో సమీకరించి అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులకు ఖర్చు పెడుతున్నప్పటికీ దేశంలో ప్రజల ఆదాయాలు ప్రభుత్వ ఖర్చులకు అనుగుణంగా పెరగటం లేదు. ప్రభుత్వానికి ప్రజల పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకున్నట్లయితే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకెళ్ళగలదు. పన్నుల ఎగవేతను, నిధుల దుర్వినియోగాన్ని అవినీతిని నిర్మూలించగలగాలి. బినామీ ఆస్తుల నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యడంతో పాటు భూముల నిజ విలువ (మార్కెట్) ఆధారంగా స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఛార్జీలు విధించటం, నల్లధనాన్ని పూర్తిగా అరికట్టి 90 శాతం డిజిటల్ లావాదేవీలు ప్రోత్సహించటం ద్వారా అదనపు ఆదాయాన్ని రాబట్టి తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చును. ఇందులో భాగంగా 500 రూపాయల నోట్లు రద్దు చెయ్యాలి. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రోడ్లు, రైల్వేలు, నౌకయానం, ప్రజా రవాణ, విద్యుత్‌శక్తి మొదలైన మౌలిక వసతుల రంగాలలో మూలధన పెట్టుబడి పెంచాలి. ప్రభుత్వ సబ్సిడీలు, సంక్షేమ కార్యక్రమాలు సమాజంలో పేదలు, అర్హులు, సామాన్యులకు మాత్రమే ఇవ్వడం ద్వారా వృథా ఖర్చులు అరికట్టి బడ్జెట్‌లో మిగులు సాధించి పేదల సంక్షేమానికి అదనంగా ఖర్చు పెట్టవచ్చు. అంతే కాకుండా ఇతర అభివృద్ధి చెందిన




దేశాల్లో 60 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి వయోవృద్ధునికి ప్రభుత్వమే పెన్షన్ అందజేస్తుంది. మన దేశంలో కూడా ఎలాంటి పెన్షన్ పొందని 60 ఏళ్ళు నిండిన వృద్ధులందరికీ ప్రతి నెలా కనీసం రూ.5000 పెన్షన్ అందజేయాలి. ప్రఖ్యాత నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్య సేన్ అభిప్రాయం ప్రకారం పేద ప్రజలు, రైతులు, కూలీలు, సామాన్యులు, అన్ని వర్గాల ప్రజల ఆదాయాలు రెట్టింపు అయినట్లయితే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వస్తువు సేవలకు డిమాండ్ పెరుగుతుంది. తద్వారా పారిశ్రామిక, సేవా రంగాలు అభివృద్ధి చెంది మొత్తం ఆర్థిక వ్యవస్థలలోని అన్ని రంగాలు సమతుల్యంగా అభివృద్ధి చెందుతాయి. ఆ విధంగా పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు తొలగిపోగలవు. దేశంలోని ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక భద్రత లభించినప్పుడే దేశం నిజంగా అభివృద్ధి చెందినట్లుగా భావించాలి.

# ట్రంప్ హెచ్చరికలు




అమెరికా అధ్యక్ష ఎన్నికలబరినుంచి జోబైడెన్ తప్పుకోబోతున్నారని, సదరు నిష్క్రమణ ఉన్నతంగా, గౌరవంగా ఉండేందుకు ఏమిచేయాలన్న వ్యూహరచన ప్రస్తుతం సాగుతోందని వార్తలు వస్తున్నాయి. ఇటీవలి ప్రెసిడెన్షియల్ డిబేట్ తరువాత బైడెన్‌కు ఎదురుగాలి మరీ ఎక్కువైంది. ఒకపక్క సర్వేలు బైడెన్ వెనుకబడినట్టుగా చెబుతూంటే, మరోపక్క ఆయన ఇలా మాటల్లోనూ, చేతల్లోనూ తడబడుతూంటే ఈమారు విజయం అసాధ్యమని డెమోక్రాట్లకు అనిపించింది. ఇంతలో, ట్రంప్‌మీద హత్యాయత్నం జరగడంతో ఉన్న ఆశలు కూడా నీరుగారిపోయాయి. ట్రంప్ రెండడుగులు ముందున్నారని సర్వేలు తేల్చేశాయి. దీనికితోడు, ఇప్పుడు బైడెన్‌ను కరోనా చుట్టుముట్టి కదల్లేకుండా చేసింది. ఇన్ని కష్టాల మధ్య, ఇంతవయసులో పదవికోసం పాకులాడటం దేనికని బైడెన్‌కు జ్ఞానోదయం కలిగివుండవచ్చు. ఆయన తప్పుకొని ఆ స్థానంలో ఎవరు వచ్చినా ఈ ఆఖరుదశలో ఏమి అద్భుతాలు చేయగలరన్న ప్రశ్న ఉండనే ఉంది. ఎవరిని అధికారపీఠంమీద కూచోబెట్టాలన్నది అంతిమంగా అమెరికన్ల ఇష్టాయిష్టాలమీద ఆధారపడి ఉంటుంది కానీ, అది డోనాల్డ్ ట్రంప్ అయినపక్షంలో అమెరికా విదేశాంగవిధానంమీద ఆ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందన్న మాట నిజం. ఇటీవల రిపబ్లికన్ పార్టీ కన్వెన్షన్ సందర్భంగా తైవాన్‌కు సంబంధించి ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అలవోకగా అన్నవి కావు. చైనానుంచి దానిని రక్షించాలంటే అమెరికాకు తైవాన్ మరింత ఎక్కువ కప్పం కట్టాలన్నది ఆ వ్యాఖ్యల సారాంశం. తైవాన్‌ను కాపాడటానికి చాలా ఖర్చవుతోందనీ, అమెరికా చిప్‌మార్కెట్‌ను తన్నుకుపోయి, ఇక్కడి ఉపాధి అవకాశాలను చావుదెబ్బతీసిన తైవాన్ భద్రతకు పూచీపడాలంటే ఆ రేటు ఎక్కువగా ఉంటుందని ఆయన నర్మగర్భమైన వ్యాఖ్యలు చేశారు. తైవాన్ అతిజాగ్రత్తగా ప్రతిస్పందించింది కానీ, ట్రంప్‌మాటలు అమెరికా విశ్లేషకులకు, మీడియాకు ఆగ్రహాన్ని కలిగించాయి. నేను అధికారంలోకి రాగానే నువ్వు తైవాన్‌తో యుద్ధం చేయి, దానిని వశం చేసుకో, నేను నోరువిప్పను, జోక్యం చేసుకోను అని ట్రంప్ ముందే చైనాకు సందేశం ఇచ్చేశారని, దానిముందు సాగిలబడ్డారని సుప్రసిద్ధ అమెరికన్ దినపత్రిక తీవ్రంగా విరుచుకుపడ్డది. తైవాన్‌ను ఆదినుంచీ అమెరికా కాపాడుకొస్తున్నది. ఈ మధ్యన చైనా సైనికకవాతులతో, యుద్ధవిమానాలతో తైవాన్‌ను బెదిరించినప్పుడు అమెరికా మరింత తీవ్రంగా రంగంలోకి దిగింది. తైవాన్‌ను తనలో విలీనం చేసుకోవాలన్న చైనా లక్ష్యం, దాని ప్రాతిపదికలు, విధానాలు అందరికీ తెలిసినవే. ఈ నేపథ్యంలో, తైవాన్‌ను ట్రంప్ తూలనాడటం, అది తన భద్రతను తానే చూసుకోవాలని అనడం, 68మైళ్ళ దూరంలో ఉన్న చైనా దానిని దురాక్రమించిన పక్షంలో 9, 500మైళ్ల దూరంలో ఉన్న అమెరికా వచ్చి రక్షించడం అసాధ్యమన్న భావన వెలిబుచ్చడం ఆశ్చర్యం కలిగిస్తాయి. ఏటా కొన్ని వందలకోట్ల ఆయుధసామగ్రిని అమెరికానుంచి అది కొంటున్నది. పెడుతున్న ఖర్చుకంటే అమెరికా పొందుతున్నదే ఎక్కువని లెక్కలు చెబుతున్నాయి. గత నలభైయేళ్ళ కాలంలో కనీసం వందసార్లు అమెరికా అమ్మిన ఆయుధాలన్నీ బేరం లేకుండా కొని తైవాన్ తన రక్షణఫీజు చెల్లించుకుంటూనే ఉంది. అయినా కూడా ట్రంప్, అనంతరం ఆయన విధాన సలహాదారు ఈ వ్యాఖ్యలు చేశారంటే, తైవాన్‌నుంచి మరింత పిండుకోవాలన్నది ఉద్దేశం కావచ్చు, లేదా చైనాకు శాంతి, సయోధ్యల సందేశమూ కావచ్చు. చైనాతో బేరసారాలకు తైవాన్‌ను ఎరవేసేప్రయత్నమూ కావచ్చు. ఈ సందర్భంగా ఆయన అమెరికాను ఓ బీమాకంపెనీతో పోల్చడం విశేషం. మరి, ప్రాణంమీదకు వస్తే, తైవాన్‌ను వచ్చి రక్షిస్తుందా? ట్రంప్ వ్యాఖ్యల్లో లేదన్న సమాధానం స్పష్టంగా ఉంది. ఆయన గతంలో జింగ్‌పింగ్‌తో మాట్లాడుతూ ఒకే చైనా విధానానికి సానుకూలత వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ యుద్ధం విషయంలోనూ ట్రంప్ ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. తాను అధికారంలో ఉండివుంటే యుద్ధమే జరిగేది కాదన్న ట్రంప్ ఆ తరువాత ఉక్రెయిన్‌కి అందించే ఆయుధ, ఆర్థిక సహాయాల విషయంలో ఇప్పటివిధానానికి పూర్తిభిన్నంగా వ్యాఖ్యలు చేస్తూ జెలెన్‌స్కీని ఇరుకునపెట్టారు. తాను గెలిస్తే సైనికసాయం ఆపేస్తానని ప్రకటించి, పుతిన్‌తో బేరాలాడుకున్న విమర్శలు ఎదుర్కొన్నాడు. తైవాన్, ఉక్రెయిన్, గాజా ఇత్యాది విషయాల్లో రేపు ఒకవేళ అధికారంలోకి వస్తే గనుక ట్రంప్ ఏవిధంగా వ్యవహరిస్తారో చూడాలి.

# శబ్ద కాలుష్యంతో ప్రాణాపాయం



ఆధునిక పట్టణాలు శబ్ద కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయి. శబ్ద తీవ్రతను కొలవడానికి డెసిబుల్ (డిబీ) అనే ప్రమాణాలను వినియోగిస్తారు. నివాస ప్రాంతాల్లో సాధారణంగా 50 డిబీ శబ్ద స్థాయి ఉంటుంది. ఐరాస నిర్వచనం ప్రకారం 65 డెసిబుల్స్ శబ్ద స్థాయి దాటితే శబ్ద కాలుష్యానికి దారి తీస్తుంది. శబ్ద తీవ్రత లేదా స్థాయి 85 డెసిబుల్స్ దాటితే హానికారక ప్రతికూల ప్రభావాన్ని చూపుతూ శబ్ద కాలుష్యానికి కారణం అవుతుంది. దీర్ఘకాలం పాటు శబ్ద కాలుష్య ప్రాంతాల్లో జీవించిన మానవులు, జంతువుల వినికిడి వ్యవస్థలు, సాధారణ ఆరోగ్యంపై తీవ్ర ప్రమాదకర ప్రభావాన్ని చూపుతుంది. శబ్ద కాలుష్యంతో హృదయ సంబంధ సమస్యలు, కరోనరీ ఆర్టరీ వ్యాధులు, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం, పిల్లలు/వృద్ధుల్లో శాశ్వత వినికిడి లోపం, చెవులు దెబ్బతినడం, నిద్రా భంగం, పని తీరుపై దుష్ప్రభావం, అధిక రక్తపోటు, పల్స్ రేటు పెరగడం, గుండె పోటు, తలనొప్పి, ఉత్పాదకత కోల్పోవడం, మానసిక ఒత్తిడి పెరగడం, త్వరగా అలసిపోవడం, హృదయ స్పందన పెరగడం, శ్వాస సంబంధ ఇబ్బందులు, ఆందోళన/చికాకు, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గడం లాంటి పలు అనారోగ్య ప్రభావాలు కనిపిస్తాయి. ఇంట్లో వాడే ఎలక్ట్రానిక్ పరికరాలను తక్కువగా వాడడం, యంత్రాలు వాడిన సందర్భాల్లో తలుపు మూసివేయడం,

చెవుల్లో ప్లగ్గులు లేదా దూది వాడడం, సౌండ్ తగ్గించడం, శబ్దానికి దూరంగా ఉండడం, నివాస ప్రాంతాల్లో చెట్లను పెంచడం, పరిమితిలో శబ్దాలను వాడడం, శబ్దాలను గ్రహించే మెషినరీ వాడడం, యంత్రాలకు తరుచుగా గ్రీస్ రాయడం, సైలెన్సర్లను తప్పనిసరిగా బిగించడం, శబ్ద కాలుష్యాన్ని కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం, శబ్ద స్థాయిని తరుచుగా కొలవడం, సౌండ్ ప్రూఫ్ కర్టెన్లు వాడడం, అవగాహన కల్పించడం, సక్రమంగా చట్టాల అమలు, సౌండ్ ప్రూఫ్ నిర్మాణాలు చేపట్టడం, తక్కువ సౌండ్‌తో ఇయర్ ఫోన్లు వాడడం, లౌడ్ స్పీకర్లను నియంత్రించడం లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరమని భావించాలి శబ్ద కాలుష్యాన్ని నిర్లక్ష్యం చేస్తే శాశ్వత నిశ్శబ్ద సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని తెలుసుకోవాలి. రెండు గంటల పాటు తీవ్రమైన శబ్దాలను విన్న వ్యక్తులు తప్పనిసరిగా 16 గంటలు శబ్దాలు లేని ప్రాంతాల్లో గడపాలి. ఆసుపత్రులు, విద్యాలయాలు, కోర్టులు లాంటి ప్రదేశాలను 'సైలెన్స్ జోన్స్'గా ప్రకటించి ఆచరణలో పెట్టాలి. పెళ్ళిళ్ళు, జాతరలు, పూజలు, శుభ అశుభ సామాజిక కార్యక్రమాల సందర్భాల్లో అధిక శబ్దాలను వెదజల్లే డిజే (డిస్క్ జాకీ) మోతలతో మానవ, జంతు ఆరోగ్యాలపై సత్వరమే దుష్ప్రభావం కలుగుతుంది. డిజే మోతలను భరించలేక వెంటనే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలను ఎక్కువగానే చూస్తున్నాం. దేశవ్యాప్తంగా డిజే మోతలు పరిమితులు దాటి పోతుండడం తీవ్ర భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. శబ్దానికి గుండె పోటుకు, చెవికి గుండెకు విడదీయరాని సంబంధం ఉంటుంది. డిజే శబ్దాల మోతలతో గుండె వేగంగా కొట్టుకోవడం, మెదడుపై తీవ్ర ప్రభావం చూపడం, స్ట్రోక్‌లు, మానసిక కల్లోలం, అసహనం/భయం/ఆందోళనలు పెరగడం, ఒత్తిడి, వినికిడి కోల్పోవడం, దృష్టి లోపం, నిద్ర లేమి, మాట తడబడడం, తీవ్రమైన తలనొప్పి, నరాల బలహీనత లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. డిజే సౌండ్లతో వన్య ప్రాణులు, సాధు జంతువులు కూడా తీవ్ర అనారోగ్యానికి కారణం అవుతాయి. సంతోషంగా నిర్వహించుకునే సామాజిక కార్యక్రమాలు మన ప్రాణాలను హరించేలా వుండకూడదు. చావుకు, పుట్టుకకు ఒకే రకంగా డిజే సౌండ్లు వాడుతూ, మన ప్రాణాలను మనమే ప్రమాదంలోకి నెట్టుకుంటున్నాం. నేడు అనుభవించిన శబ్ద కాలుష్యం రేపటి ఆరోగ్యాన్ని హరించవచ్చని తెలుసుకుందాం. మన ప్రాణాలను తీసే తీవ్రమైన సౌండ్లు మనకు వద్దు. శబ్దాలను జీవకోటి ఆరోగ్య ప్రదాతలుగా మార్చుకుందాం. అనవసర శబ్దాలను ఆమడ దూరంలో పెడదాం.

జనం రిపోర్టర్


శుక్రవారం - 26 - జూలై - 2024

# సైన్యం కస్టడీకి ఇమ్రాన్ ఖాన్ దంపతులు?



పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ దంపతులను సైన్యం కస్టడీకి అప్పగించే అవకాశాలు ఉన్నట్టు వార్తా కథనాలు వస్తున్నాయి. దీంతో మిలిటరీ కస్టడీని ఆపాలంటూ ఆయన కోర్టును ఆశ్రయించారు. పాకిస్థాన్ క్రికెట్ లెజండ్‌గా గుర్తింపు పొందిన ఇమ్రాన్.. పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తర్వాత ఆయన దేశ ప్రధానిగా కూడా పనిచేశారు. అయితే, గత యేడాది మే నెల 9వ తేదీన జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో అల్లర్లకు కుట్రపన్నారంటూ ఆయనతో పాటు ఆయన భార్య బుష్రా బీబీపై నిందలు మోపి అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఇపుడు వీరిద్దరినీ సైనిక కస్టడీకి ఇచ్చే అవకాశాలు ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రయత్నాలను ఆపాలని వారు కోర్టును ఆశ్రయించనున్నారు. ఓ కేసు విచారణ నిమిత్తం గురువారం జైలు నుంచి కోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. 'మమ్మల్ని మిలిటరీ జైలుకు పంపించేందుకు వారు కుట్రలు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ మా పార్టీకి చెందిన కార్యకర్తలను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. నాపైనా అలాంటి చర్యలకే పాల్పడాలని చూస్తున్నారు' అని ఆరోపించారు. తనను సైన్యం కస్టడీకి అప్పగించకుండా అడ్డుకోవాలని కోరుతూ లాహోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మే 9 నాటి అల్లర్లకు సంబంధించిన వ్యవహారంలో సీసీటీవీ ఫుటేజ్‌లు మిస్ అయ్యాయని, వాటిని దొంగలించిన వారే అసలు నేరస్థులని అన్నారు. ఇలాంటి కేసుల్లోని నిందితులను పౌర న్యాయస్థానాల పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే.. ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనలకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ బేస్ క్యాంప్, జనరల్ హెడ్‌క్వార్టర్స్‌పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# పెరుగుతున్న ప్రాణాంతక కార్బన్ డయాక్సైడ్ వాయువు..



నాసా ప్రపంచ పటాన్ని రూపొం దించింది. ఇందులో ప్రాణాం తకమైన కార్బన్ డయాక్సైడ్ మేఘాలు ప్రపంచ వ్యాప్తంగా కదులుతున్నట్లు కనిపిస్తుంది. ఆ మ్యాప్‌లో జూమ్ చేస్తే.. మీ నగరం పై కార్బన్ డయాక్సైడ్ మేఘాల ప్రభావాన్ని కూడా చూడొచ్చు. జూమ్ చేసిన తర్వాత పవర్ ప్లాంట్ నుంచి 2 బయటకు రావడాన్ని వీడియోలో చూడవచ్చు. ఈ ప్రాణాంతక వాయువు మేఘాలు భూమి యొక్క మొత్తం వాతావరణాన్ని కప్పివేస్తున్నాయి. అవి ఒక ఖండం నుంచి మరో ఖండానికి సముద్రం మీదుగా ప్రయాణిస్తూనే ఉంటాయి. అయితే ప్రపంచంలో ఇంత 2 ఎక్కడి నుంచి వస్తోంది? అనే ప్రశ్న తలెత్తుతోంది. నాసా గొడ్డార్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌కు చెందిన వాతావరణ శాస్త్రవేత్త లెస్లీ ఓట్ మాట్లాడుతూ.. కార్లు మరియు ట్రక్కులు ఉద్గారాలకు కారణంగా ఈ ప్రాణాంతక వాయువు ఉత్పత్తి అవుతోందన్నారు. చైనా, అమెరికా మరియు దక్షిణాసియా అడవుల్లో కార్చిచ్చు కూడా దీనికి కారణం.

"దిశ సాలియన్‌పై ఆదిత్య ఠాక్రే అత్యాచారం చేశాడని చెప్పాలి".. మహా రాజకీయాల్లో ప్రకంపనలు..

ఆఫ్రికా మరియు దక్షిణ అమెరికాలో చాలా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు అటవీ మంటల కారణంగా వెలువడుతున్నాయి. నియంత్రిత వ్యవసాయ పద్ధతులు మరియు అటవీ నిర్మూలన చోటుచేసుకుంటోంది. అంతే కాకుండా ఇక్కడ చమురు, బొగ్గు మండడం వల్ల కూడా కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతోంది. నాసా ఈ మ్యాప్‌ను రూపొందించడానికి దాని సైంటిఫిక్ విజువలైజేషన్ స్టూడియోను ఉపయోగించింది. అంటే ఇది అధిక రిజల్యూషన్ మోడల్. ఇందుకోసం శాస్త్రవేత్తలు గొడ్డార్డ్ ఎర్త్ అబ్జర్వింగ్ సిస్టమ్ (జియోస్) నుంచి డేటా సహాయం తీసుకున్నారు. ఇంత కార్బన్ డై ఆక్సైడ్ విడుదలైతే భూమి వాతావరణం మారిపోతుందనేది ప్రశ్న. ప్రమాదకరమైన వాతావరణం ప్రమాదకరంగా మారుతుంది.

పెరుగుతున్న కూరగాయల ధరలు.. స్పందించిన కేంద్ర ప్రభుత్వం

సీవో 02 కారణంగా.. ప్రతి సంవత్సరం వేడి పెరుగుతోంది. గత ఏడాది ప్రపంచంలోనే అత్యంత వేడి సంవత్సరంగా నాసా పేర్కొంది. అయితే ఇప్పుడు ఈ ఏడాది కూడా హాట్ హాట్ గా మారింది. మే 2024లో, వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పరిమాణం కొన్ని చోట్ల మిలియన్‌కు 427 భాగాలుగా నమోదైంది. 1750 సంవత్సరంలో ఇది మిలియన్‌కు 278 భాగాలు. దీని వల్ల గత 50 ఏళ్లలో వాతావరణం ఎక్కువగా ప్రభావితమైంది. ఈ వాయువు కొంత పరిమాణంలో అవసరం.. కానీ భూమి యొక్క వాతావరణంలో దాని పరిమాణం నిరంతరం పెరుగుతోంది. గత 50 ఏళ్లలో భారీగా పెరిగింది.

# పెరుగుతున్న కూరగాయల ధరలు..



గత కొన్ని రోజులుగా దేశంలో కూరగాయల ధరలు ఆకాశాన్న ంటుతున్నాయి. బంగాళదుంపలు, ఉల్లిపాయలు, టమోటాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. టమోటా, ఉల్లి, బంగాళదుంప వంటి నిత్యావసర కూరగాయల రిటైల్ ధరలు.. 15 శాతం నుంచి 58 శాతానికి పెరిగాయి. అందుకు కారణం వర్షం ప్రభావంతో పాటు.. ఇతర కారణాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పరిస్థితి తాత్కాలికమేనని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రానున్న రోజుల్లో ధరలు అదుపులోకి రానున్నాయని తెలిపింది. అయితే కూరగాయల ధరలు ఎందుకు వేగంగా పెరుగుతున్నాయి? దీని వెనుక ప్రభుత్వం ఏం చెప్పిందో తెలుసుకుందాం. ఉద్యోగాల జాతర.. ఏకంగా 71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు.. ఇటీవల పార్లమెంట్‌లో సమర్పించిన ఆర్థిక సర్వేలో కూరగాయల ధరలు పెరగడానికి గల కారణాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రతికూల వాతావరణం, పంట నష్టాలు గత రెండేళ్లలో వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేశాయని ప్రభుత్వం నివేదించింది. ఈ కారణంగా.. ఆహార ధరలు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొంది. కేవలం కూరగాయల ధరలే కాకుండా.. పప్పుధాన్యాల ఉత్పత్తిని కూడా ప్రభావితం చేశాయని తెలిపింది. 2023-2024లో దేశంలో చాలా ప్రతికూల వాతావరణ సంఘటనలు జరుగుతాయని నివేదికలో చెప్పారు. దీంతో పంటలకు చాలా నష్టం వాటిల్లింది. అంతే కాకుండా.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రిజర్వాయర్ స్థాయిలు క్షీణించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార ధరలను ప్రతికూలంగా ప్రభావితం చేసింది. అందువల్ల.. వినియోగదారుల ఆహార ధరల సూచీ ఆధారంగా ఆహార ద్రవ్యోల్బణం 22లో 3.8 శాతం నుండి 23లో 6.6 శాతానికి.. 24లో 7.5 శాతానికి పెరిగింది. సెంటర్లకు పరుగుపెడుతున్న భారతీయులు.. పడిపోతున్న సంతానోత్పత్తి రేటు.. కారణాలేంటి..? వాతావరణ మార్పుల కారణంగా ఆహార పదార్థాల ధరలు పెరుగుతున్నాయని ఆర్థిక సర్వేలో తేలింది. అంతే కాకుండా.. ఆయా ప్రాంతాల వారీగా పంటలకు వచ్చే వ్యాధుల కారణంగా కూరగాయల సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో.. మార్కెట్లోకి దిగుబడి తగ్గి ధరలు పెరుగుతున్నాయి. ఈ కారణంగా టమాట ధరలు పెరిగాయి. గత రెండేళ్ళలో ప్రతికూల వాతావరణం.. తక్కువ ఉత్పత్తి కారణంగా ఉల్లి ధరలు, కందిపప్పు ధరలు పెరిగాయి. అయితే రబీ సీజన్‌లో నెమ్మదిగా విత్తడం, దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణ అవాంతరాల కారణంగా పలు ఉత్పత్తులు దెబ్బతిన్నాయి.

# నీట్ యూజీ రివైజ్డ్ ఫలితాలు విడుదల




నీట్‌పై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. నీట్ యూజీ 2024 రివైజ్డ్ ఫలితాలను మళ్లీ విడుదల చేసింది. ఫిజిక్స్‌లో అస్పష్టమైన ప్రశ్న తలెత్తింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఫలితాలను సవరించి గురువారం మరోసారి విడుదల చేశారు. ఇదిలా ఉంటే జూన్ 4న విడుదల చేసిన ఫలితాల్లో 67 మంది విద్యార్థులు టాప్ ర్యాంకు పొందారు. అయితే తాజా ఫలితాలతో విద్యార్థుల స్కోర్‌లో ప్రభావితం అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఉద్యోగాల జాతర.. ఏకంగా 71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు..

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశాన్ని కుదిపేసింది. అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. విచారించిన న్యాయస్థానం.. పరీక్ష రద్దుకు అంగీకరించలేదు. దీంతో సవరించిన ఫలితాలతో గురువారం మరోసారి విడుదల చేశారు. ఇదిలా ఉంటే బుధవారం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ.. నీట్ రద్దు చేయాలని తీర్మానం చేసింది.

# తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఏమిచ్చారు?



కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణకు నిధుల కేటాయింపు వ్యవహారంపై చర్చ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, పోలవరం సహా వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపుపై మాట్లాడుతూ నిర్మలా సీతారామన్.. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావించారు. అదే చట్టం కింద ఏర్పాటైన తెలంగాణకు మాత్రం నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ మండిపడుతున్నాయి. కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. "తెలంగాణ అనే పేరు పలకడానికి కూడా కేంద్రం ఇష్టపడటం లేదు" అని వ్యాఖ్యానించారు. "కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించాల్సిన నిధుల్లో వివక్ష చూపడాన్ని ఖండిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవటం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తోంది" అని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సభలో ప్రవేశపెట్టారు.

బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి

జులై 4న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాని మోదీని కలిసి 12 అంశాలపై వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ అడిగిందేమిటి? జులై 4న ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిశారు. ఆ సందర్భంగా 12 అంశాలపై ప్రధానికి వినతిపత్రం అందించారు. అందులో నిధులు అవసరమైన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు, అవసరమైతే అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణ అడిగినవి ఇవీ..

తెలంగాణకు తక్షణం ఐఐఎంను మంజూరు చేయాలి.

2010లో హైదరాబాద్‌కు మంజూరు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్టును పునరుద్ధరించాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ప్రస్తావించిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలి. సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణకు చోటు కల్పించాలి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లను తెలంగాణకు మంజూరుచేయాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద తెలంగాణకు ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలి. హైదరాబాద్-కరీంనగర్, హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గాల్లో ఎలివేటెడ్ కారిడార్‌లతో పాటు నగరంలో రోడ్ల విస్తరణకు అవసరమైన 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న మేరకు బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలి. భారత్‌మాల పథకం కింద సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణకు రాష్ట్ర వాటాగా అవసరమైన 50 శాతం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి. అలాగే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న ఆర్ఆర్ఆర్‌కు ఆమోదం ఇవ్వాలి. 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలి. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, తెలంగాణ సైబర్ బ్యూరో ఆధునికీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు, వాటిని అరికట్టడానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం నిధులు మంజూరు చేయాలి. కేంద్రం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాకును ఆ జాబితా నుంచి తొలగించి సింగరేణికి నేరుగా కేటాయించాలి. గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గు నిల్వల క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలోని కోయగూడెం బ్లాక్ 3, సత్తుపల్లి బ్లాక్ 3 గనులను కూడా సింగరేణికి కేటాయించాలి. రాష్ట్రానికి అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలి. వీటితోపాటు గత డిసెంబర్, ఈ ఏడాది మార్చిలో రేవంత్ రెడ్డి ప్రధానిని కలిసిన సందర్భంలో మెట్రో రెండో దశకు నిధులు ఇవ్వాలని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని కోరారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని అడిగారు. బడ్జెట్‌కు ఒక రోజు ముందు దిల్లీలో కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు రూ. 4 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్‌లను ఎంపిక చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరారు. వీటిల్లో ఏ ఒక్కటీ కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావనకు రాలేదు.

బడ్జెట్‌లో తెలంగాణకు ఏం ఇచ్చారు?

తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.6,577 కోట్లను కేంద్రం వివిధ పథకాల ద్వారా తెలంగాణకు ఇచ్చింది. అయితే వాస్తవానికి రూ.14వేల కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఆ మేరకు కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన నిధులకు కోత పడిందని తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు రూ.122 కోట్లు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) కు రూ.10.84 కోట్లు, సింగరేణికి రూ.1600 కోట్లు, అటామిక్ మినరల్స్ రీసెర్చ్ డైరెక్టరేట్‌కు రూ.352 కోట్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.14,300 కోట్లు, పన్నుల వాటా కింద రూ. 26 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆర్థిక శాఖలోని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

దీనిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు.

"తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అనడం అర్థరహితం. తెలంగాణ సహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వబోతోంది. శాఖల వారీగా చెప్పే బడ్జెట్‌లో దీనిపై స్పష్టత వస్తుంది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో చెప్పారు. అది సాధ్యం కాదని నిపుణుల కమిటీ తేల్చిన మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సమర్పించలేదు. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో 210 కిలోమీటర్లు తెలంగాణలో ఉంది" అని చెప్పారు.

'అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేరు'

తెలంగాణకు నిధుల కేటాయింపుపై ఉన్న వివాదంపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చిట్టెడి కృష్ణారెడ్డి బీబీసీతో మాట్లాడారు. "బడ్జెట్‌లో తెలంగాణ పేరును ప్రత్యేకంగా తీసుకోకపోయినా, విడిగా ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇస్తోంది. రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు నిధులిస్తోంది. గిరిజన యూనివర్సిటీకి భూసేకరణ, టెక్నికల్ ప్రక్రియ ముందుకు సాగలేదు. బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లూ చెబుతూ నిధులివ్వడం అన్నిసార్లూ సాధ్యం కాకపోవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం వంటి రంగాలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించింది. ఆ నిధులలో కచ్చితంగా తెలంగాణకు వాటా ఉంటుంది. అయితే, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రస్తావన తీసుకువచ్చినందున తెలంగాణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పి ఉంటే బావుండేది" అన్నారు.

ఐఐఎం ప్రతిపాదన లేదని చెప్పేసిన కేంద్రం

బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొన్ని రోజుల ముందు.. అంటే జులై 15న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ వచ్చింది. తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేసే ప్రతిపాదన కేంద్రం వద్ద లేదని ఆ లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయాన్ని రూ. 890 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే, గిరిజన యూనివర్సిటీకి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. ఈ నిధులను సెంట్రల్ యూనివర్సిటీల గ్రాంట్లలో కలిపేశారు. నిధులు ఎంతన్న విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏముంది?

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం తరఫున కొన్ని ప్రాజెక్టులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈమేరకు అప్పట్లో కేంద్రం కొన్నిహామీలు ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలన. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు (యూనివర్సిటీ ఏర్పాటు చేసింది గానీ అవసరమైన రూ. 890 కోట్ల నిధుల కేటాయించలేదు) తెలంగాణలో ఏదైనా సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వెనుకబడిన జిల్లాలకు అభివృద్ధి నిధుల కేటాయింపు తెలంగాణలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు తెలంగాణలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటు 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపన జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలల ఏర్పాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) స్థాపన ఐటీఐఆర్‌కు సాయం "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు కూడా నిధులు ఇవ్వాలన్న బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా? చట్టంలో బయ్యారం ఉక్కు కర్మాగారం ఉంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఉంది. సాగునీటి ప్రాజెక్టుల్లో పోలవరానికి ఏ విధంగా నిధులు ఇచ్చి నిర్మిస్తున్నారో.. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డికి నిధులు ఇవ్వాలన్న ఆలోచన కేంద్రానికి రాలేదు. గిరిజన యూనివర్సిటీకి నిధులు ఇవ్వలేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై మంత్రి కేటీఆర్ స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేం కోరినప్పటికీ ఒక్కటి కూడా కేంద్రం ఇవ్వలేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగినా కేంద్రం స్పందించలేదు" అని అన్నారు కేటీఆర్.

# మహిళల ఖాతాల్లో రూ 2,500 జమ ఎప్పుడంటే..!!



తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళ అసెంబ్లీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. బడ్జెట్ ప్రతిపాదనలను ఆయన విమర్శించారు. కొత్తదనం లేదన్నారు. అదే తరహాలో మాజీ మంత్రి హరీష్ స్పందించారు. భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్ ఆసాంతం ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ లేదని ఆయన విమర్శించారు.


### బడ్జెట్ లో ఏమైంది

తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ పైన హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఆసరా పెన్షన్ల ప్రస్తావన తేకుండా వితంతువులు, వృద్ధులు, వికలాంగులను ప్రభుత్వం నిరాశపర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారుకు పేదల ప్రభుత్వం అని చెప్పుకునే అర్హత లేదని అన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చారని, బడ్జెట్‌లో ఆ విషయాన్ని కూడా ఎక్కడా ప్రస్తావించలేదని హరీష్‌రావు ఆరోపించారు.

### గొప్పలకు పోయారు

ఆర్భాటంగా అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఆరు గ్యారెంటీ ఊసెత్తలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గొప్పలకు పోయిన కాంగ్రెస్ సర్కారు.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే తేకపోవడం దారుణమని అన్నారు. బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీలా ఉన్నదని, ఇది రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపే బడ్జెట్ అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్లు పెంచుతామని ఎన్నికల్లో హామీలు ఇచ్చారని, వృద్ధుల పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని చెప్పి.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావన ఎందుకు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఓట్లు దండుకున్న సర్కారు.. ఇప్పుడు రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడలేదని, మాయమాటలతో విద్యార్థులను మోసం చేసిందని హరీష్‌రావు మండిపడ్డారు. ఆటో కార్మికులకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పారని, ఇప్పుడు ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వైఖరి కారణంగా ఇప్పటికే 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట తప్పడం ద్వారా ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు.

# ఉచిత పథకాల పేరిట భావితరాలపై భారం మోపొద్దు..



రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉచిత పథకాల్లో స్థిరత్వం తేవాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఉచిత పథకాల అమలుతో భవిష్యత్ తరాలపై భారం మోపవద్దని తెలిపారు. 'మీరు (రాజకీయ పార్టీలు) ప్రకటించే ఉచిత పథకాలను ఈనాడు సమర్థించుకోవచ్చు. కానీ ప్రజాభిప్రాయం ప్రకారం పన్నుచెల్లింపుదారులకు జవాబుదారీగా ఉండాలి. మీరు కొందరు వ్యక్తుల నుంచి పన్ను వసూలు చేసి మరికొందరికి ఇస్తున్నారు. ఉచిత పథకాలకు అర్హులై ఉండాలి' అని పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించిన మరుసటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఏది ఏమైనా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం నుంచి తాగునీరు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్యం, విద్యారంగాలకు సరిపడా నిధులు కేటాయించాలని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాల నుంచి ఎవరైనా లబ్ధి పొందొచ్చు, కానీ ఇతర పన్ను చెల్లింపు దారులపై ప్రతికూల ప్రభావం ఏర్పడకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నగదు బదిలీ పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర ఐదు హామీలతో గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంగతిని ఆమె గుర్తుచేశారు. 'కర్ణాటకలో ఏం జరుగుతుందో చూడండి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల్లేవని చెప్పకుండా ఎన్నికల హామీలను తప్పనిసరిగా గౌరవించాలి' అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుషులపై బస్సు ప్రయాణ చార్జీలు రెట్టింపు చేయడం వల్ల కుటుంబాలపైనే భారం పడుతుందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఉచిత పథకాలపై నిజాయితీతో కూడిన చర్చ జరుగాలన్నారు. 'ఉచితాలపై మీరు నిజాయితీగా చర్చ పెట్టండి. మీరు ఇచ్చే ఉచిత పథకం ఆమోద యోగ్యం కాదని అంత తేలిక్కాదు. నేను అమలు చేసే సంక్షేమ పథకాన్ని సమర్థించుకోవాలి' అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుతోపాటు వివిధ విధాన నిర్ణేతలు తరుచుగా ఉచిత పథకాలు, సంక్షేమ పథకాల మధ్య తేడాలు చెప్పడం చాలా కష్టం అని చెబుతున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com